## దుర్గమాత నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి టీజీ భరత్



**కర్నూలు విద్య, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
కర్నూలు నగరంలోని సంకల్‌బాగ్ ఘాట్ దగ్గర దుర్గమాత విగ్రహానికి పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌లు. ఈసందర్భంగా మంత్రి టీజీ భరత్ దుర్గమాత విగ్రహాన్ని స్వయంగా నిమజ్జనం చేయడం ఎంతో ఆనందకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నగర మేయర్ బి వై రామయ్య, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.




# కర్నూలు । నంద్యాల వార్త

14 అక్టోబర్ , 2024 సోమవారం పేజీలు 4


# దేవరగట్టులో.. ఆగని కర్రల సమరం..!

- దేవరగట్టుపై అర్ధరాత్రి రింగుకర్రల కరతాళనృత్యం..
- రింగుకర్రల సమరంలో 95మందికి గాయాలు - 15మందికి తీవ్ర గాయాలు
- బన్ని జైత్రయాత్రకు అశేషంగా తరలివచ్చిన లక్షలాది మంది భక్తజనం



**కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలం దేవరగట్టు బన్ని జైత్రయాత్ర దేశవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచింది. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని అనాదిగా దేవరగట్టు కొండపై మాళవి మల్లేశ్వర స్వాముల జైత్రయాత్ర వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. సాంప్రదాయ వేడుకగా జరుగుతున్న ఈ జైత్రయాత్రను తిలకించేందుకు దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు ఆంధ్ర, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి లక్షలాది మంది తరలివచ్చారు. శ్రీ మాళమల్లేశ్వరుల కళ్యాణ మహోత్సవం అనంతరం కొండపై నుండి ఊరేగింపుగా శ్రీ మాళమల్లేశ్వర స్వాముల ఉత్సవమూర్తుల వేడుక ఉత్కంఠభరితంగా కొనసాగింది.**

*ఆలూరు / హొళగుంద ప్రభాతవార్త:*





అనాదిగా వస్తున్న ఆచారం మేరకు నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట, దేవర గట్టు గ్రామస్తులు మాళ మల్లేశ్వరుల ఉత్సవ మూర్తులను శనివారం అర్ధరాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో గిరిపై నుండి కిందకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ప్రజలు, భక్తులు డివిటిలు పెట్టుకొని రింగుకర్రలతో దుర్రు..గొబరక్ అంటూ నినదిస్తూ గట్టుపైకి ఒక్కసారిగా ఎగబాకారు. దేవరగట్టులో ప్రతిఏటా విజయదశమి రోజున అర్ధరాత్రి జరిగే మాళవి మల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవ ఊరేగింపు సంబరం ఇనుప రింగుకర్రల సమరానికి వేదికగా నిలుస్తోంది. అనాదిగా వస్తున్న ఆచార, సాంప్రదాయాల ప్రకారం ఈ ఏడాది దేవరగట్టు గిరిపై విజయదశమి ఉత్సవ వేడుకలు సమరంగా సాగాయి. సాంప్రదాయాల ముసుగులో కొందరు రింగుకర్రలతో తలపడి ఆటవిక చర్యలకు పాల్పడుతుండడం సాదారణంగా మారిపోయింది. కర్రల సమరం కట్టడికి పోలీసులు చేపడుతున్న ముందస్తు చర్యలు భక్తుల కర్రల కరతాళనృత్యం ముందు చిన్నబోయాయి. అర్ధరాత్రి దేవరగట్టు కొండపై విజయదశమి బన్ని ఉత్సవ కర్రల సమరం అత్యంత ఉత్కంఠ, ఉద్రిక్త వాతావరణంలో కొనసాగింది. జిల్లా ఎస్పి బిందు మాధవ్ ఐపిఎస్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ల పర్యవేక్షణలో సుమారు 800మందితో భారీ పోలీసు బందోబస్తు మద్య దేవరగట్టు బన్ని జైత్రయాత్ర జరిగింది. సుదూర ప్రాంతాల నుండి రెండు లక్షల మంది భక్తులు దేవరగట్టు జైత్రయాత్రను తిలకించేందుకు తరలివచ్చారు. రాత్రి 11గం॥ల వరకు కాలినడకన వేలాదిగా భక్తులు దేవరగట్టు ప్రాంతానికి చేరుకున్నారు. అర్ధరాత్రి గిరిపైకి దుర్రు.. గోపరాక్.. బహుపరాక్ అంటూ భక్తాదులు ఒక్కసారిగా రింగుకర్రలతో కదంతొక్కారు. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న దేవరగట్టు పరిసర ప్రాంతం ఒక్కసారిగా వేడెక్కింది...

• వివరాలు 2లో



## పల్లె పండుగ..
## గ్రామాలన్నీ నిండుగ..!

- పల్లె పండుగకు సర్వం సిద్ధం..
- ఈ నెల 14 నుంచి 20వ తేది వరకు..
- ప్రభుత్వ ఆమోదిత పనులకు టెండర్ల నిర్వహణ..
- సంక్రాంతి లోపు పూర్తి అయ్యేలా చర్యలు..

**"రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గ్రామాలను బలోపేతం చేసే నిమిత్తం కొనసాగిస్తున్న పల్లె పండుగతో గ్రామాలన్నీ అభివృద్ధితో నిండుగ నిలుస్తాయని సర్పంచ్‌లు, గ్రామస్థాయి నాయకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రిగా, రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా పదవీబాధ్యతలను చేపట్టిన పవన్ కళ్యాణ్ గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలని చెప్పతూర్రాష్టంలోని గ్రామాల్లో అభివృద్ధిని కాంక్షించేందుకు, ఆయా ప్రాంతాల్లో అవసరమున్న సమస్యలను పరిష్కారించేందుకు చేపడుతున్నపల్లె పండుగ ఎంతో దోహదపడుతోందని పలువురు నిపుణులు తెలుపుతున్నారు"..**

**కోసిగి, అక్టోబరు 13, ప్రభాతవార్త:**
ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పల్లె పండుగ పంచాయతీవారోత్సవాలకు సర్వం సిద్ధమయింది.. ఈ పల్లె పండగ అమలుకు సంబందించి జిల్లా అధికారులు ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారు.. జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించాలని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు.. గ్రామ సభలలో వచ్చిన ప్రతిపాదన లకు సంబందించి జిల్లాలోని 7 అసెంబ్లీనియోజక వర్గాల పరిధిలో సుమారు వంద కోట్ల విలువైన 972 పనులు చేపట్టేందుకు అధి కారులు నివేదికలు సిద్దం చేసినట్లు తెలుస్తోంది.. ఈ పనులను జిల్లాలోని 465 గ్రామ పంచాయ తీలలో నిర్వహించే పల్లెపండుగ కార్యక్రమంలో ప్రారంభించాలని సూచించారు.. దీంతో అధికారులు సర్వం సిద్ధం చేసారు.. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తోంది.. ప్రధానంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.. ఇటీవల నిర్వహించిన గ్రామసభలలోవచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలపడంతో పాటు అభివృద్ధి పనులను ఒకేసారి ప్రారంభించాలని సంకల్పించారు.. అందులోభాగంగానే ఈ నెల 14 నుండి 20 తేది వరకు పల్లె పండుగ కార్యక్రమాన్ని చేపట్టారు.. కర్నూలు జిల్లాలో 465 గ్రామ పంచాయతీలలోజరిపే కార్యక్రమం నిర్వహణకు అధికార యంత్రాంగం ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసింది.. ఇక జిల్లా అధికారులు టెండర్ల నిర్వహణపైదృష్టి సారించినట్లు తెలుస్తోంది.. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు అగ్రిమెంట్ చేసుకుని పనులు చేపట్టే దిశగా పంచాయతీరాజ్ శాఖకసరత్తు చేస్తోంది.. ప్రధానంగా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్డు, బిటి రోడ్లు, డబ్ల్యూబియం రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలలకు ప్రహరి గోడలు వంటిమౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టారు.. రాష్ట్రంలో 2,239 కోట్లు విలువైన 26,715 పనుల...

2లో

## పూర్ణహుతితో ముగిసిన.. దసర మహోత్సవాలు

**: నందివాహనంపై ఆది దంపతులు :**
**: శ్రీభ్రమరాంబాదేవి అలంకారంలో అమ్మవారు**

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్13, ప్రభాతవార్త**
శ్రీశైలక్షేత్రంలో వైభవంగా జరిగిన దసర మహోత్సవాలు చివరిరోజైన శనివారంనాడు ఉదయం మండపారాధనలు, కలశార్చనలు, జపానుష్టానాలు, విశేష కుంకుమార్చనలు, ఉపాంగహవనములు, చండిహోమం, రుద్రహోమం, జయాదిహోమాలు నిర్వహించబడ్డాయి.

**పూర్ణహుతితో ముగిసిన ఉత్సవాలు:**
ఉత్సవాలలో భాగంగా శ్రీ అమ్మవారి యాగశాలలో చండీయాగ, పూర్ణాహుతి ,శ్రీ స్వామివారి యాగశాల నందు రుద్రయాగ పూర్ణాహుతి నిర్వహించబడ్డాయి. తరువాత కలశోద్వాసన కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. పూర్ణాహుతి కార్యక్రమంలో శాస్త్రోక్తంగా నారికేళాలు, పలు సుగంధద్రవ్యాలు, నూతన వస్త్రాలు మొదలైన ద్రవ్యాలను హోమగుండంలోకి ఆహుతిగా సమర్పించడం జరిగింది. తరువాత మల్లికాగుండం వద్ద చండీశ్వరస్వామివారికి అవబృధ స్నానం జరిపించబడింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాదికారి డి. పెద్దిరాజు, ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, అద్యాపక(స్థానాచార్యులు), అర్చకస్వాములు, వేదపండింతులు, తదితరులు పాల్గొన్నారు.




**శ్రీభ్రమరాంబాదేవి అలంకారం:**
ఈ నవరాత్రి మహోత్సవాలలో చేయబడుతున్న నవదుర్గ అలంకారంలో భాగంగా సాయంత్రం శ్రీఅమ్మవారి ఉత్సవమూర్తిని శ్రీభ్రమరాంబాదేవి స్వరూపంలో (నిజాలంకరణ) అలంకరింపజేయడం జరిగింది. అష్టభుజాలు కలిగిన ఈ దేవి శూలం, బాకు, గద, ఖడ్గం, విల్లు, డాలు, పరిఘ మొదలైన ఆయుధాలను ధరించి దర్శనమిచ్చారు.



**నందివాహనంపై ఆది దంపతుల విహారం:**
ఈ ఉత్సవాలల్లో భాగంగా శ్రీస్వామిఅమ్మవార్లకు నిర్వహిస్తున్న వాహనసేవలలో భాగంగా శనివారంనాడు నంది వాహనసేవ జరిపించబడింది. ఈ వాహనసేవలలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరింపజేసి నంది వాహనంపై వేంచేబు చేయించి పూజాదికాలు చేయబడ్డాయి. అనంతరం నంది వాహనాధీశులైన స్వామివారిని, అలంకీకృత శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారి ఉత్సవరులను ఆలయ ఉత్సవంలో మేళ తాళాలు, మంగళవాయిధ్యాలు, భజంత్రిలు, వివిధ జానపద కళారూపాలు ప్రదర్శన నడుమ ఊరేగించారు. ఆలయ ఉత్సవంలో దేవస్థానం ఈఓ డి. పెద్దిరాజు దంపతులు, అర్చకస్వాములు, అదికారులు, భక్తులు శ్రీస్వామిఅమ్మవార్లను తిలకించి పునీతులైయా ్యరు.

**శాస్త్రోక్తంగా శమీపూజ:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని శాస్త్రోక్తంగా శమీ వృక్షము వద్దకు తోడ్కొని రావడం జరిగింది. తరువాత శమీవృక్షము వద్ద ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి.

**తెప్పోత్సవం:** దసర మహోత్సవాలను పురస్కరించుకోని సాయంకాలం శ్రీస్వామి అమ్మవార్లకు తెప్పోత్సవం నిర్వహిచడం జరిగింది. ఆలయ పుష్కరిణీ వద్ద ఈ తెప్పోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



## ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలి

**- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్**



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ఆ దుర్గామాతను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వేడుకున్నారు. ఆదివారం సంకల్ బాగ్ వద్ద గంగా మాత విగ్రహానికి, దుర్గామాత విగ్రహానికి పూజలు నిర్వహించి రావణ దహనం గావించి అనంతరం నిమజ్జనాన్ని రాష్ట్ర మంత్రి టీజీ భరత్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఆ దుర్గామాతకు 9 రోజుల పాటు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. శరన్నవరాత్రుల్లో భాగంగా కర్నూలు నగరంలో అంగరంగ వైభవంగా పూజలు అందుకొని 11వ రోజు నగరంలో దుర్గామాతల నిమజ్జన కార్య క్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రజలందరు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండేలా చూడాలని ఆ దుర్గామాతను వేడుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. గణేష్‌నిమజ్జనం లాగానే దుర్గామాత నిమజ్జనాల కూడ జరుపుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు. టీజీవి గ్రూప్ ద్వారా దాదాపు రూ.5 లక్షలతో 47 మట్టి దుర్గామాత విగ్రహలను ఏర్పాటుచేయడం జరిగిందని ఇదేవిధంగా గణేష్ ఉత్సవాలను కూడ వచ్చే సంవత్సరం మట్టి విగ్రహాలతో నిర్వహించుకోవాలని మంత్రి కోరారు. ఇలా చేయడం కొరకు విశ్వహిందూ పరిషత్ వారు, ఆర్ఎస్ఎస్ భక్తులు అందరు సహకరించి మట్టి విగ్రహాల వాడకంలో కర్నూలు రాష్ట్రంలోనే నంబర్‌వన్‌గా ఉండేలా చూడాలన్నారు. గత 22 సంవత్సరాల నుంచి దుర్గామాతల నిమజ్జనాలు నిర్వహించుకోవడం రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా మన కర్నూలు నిర్వహించుకుంటున్నామన్నారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ దుర్గామాత నిమజ్జన ఉత్సవాలు చాల ఘనంగా జరుపుకుంటున్నామని ఈసంవత్సరం కంటే వచ్చే సంవత్సరం మరింత ఘనంగా జరిగేలా జరుపుకోవాలని, కర్నూలు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేలా ఆ దుర్గామాత ప్రజలను ఆశీర్వదించిందని ఎంపీ అన్నారు. ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి మాట్లాడుతూ దుర్గామాత దయ వల్ల దేవిశరన్నవరాత్రులను భక్తిశ్రద్దలతో నిర్వహించుకున్నామని కర్నూలు నగరం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలని ఆ దుర్గామాతను వేడుకుంటున్నట్లు తెలిపారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రుల సందర్భంగా 9 రోజుల పాటు పూజలందుకున్న అమ్మవారి విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమం నగరంలో పండుగ వాతావరణంలో జరుగుతుందని చెప్పారు. దుర్గాదేవి మహిషాసురుని సంహరించిన సందర్భాన్ని పురష్కరించుకొని దసరా పర్వదినాన్ని నిర్వహిస్తామని వివరించారు. మహాభారతంలో పాండవులు తమ ఆయుధాలను జమ్మిచెట్టుపై పెట్టారని ఆయుధాలను తుప్పుపట్టకుండా ఉండేందుకే వారు జమ్మిచెట్టుపై పెట్టారు అన్న ప్రచారం వినినట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు మన సంస్కృతి ధర్మాలను కాపాడుకోవాలని కోరారు. నగర మేయర్ బి వై రామయ్య మాట్లాడుతూ కర్నూలు జిల్లాకు మంచి పేరు వచ్చేవిధంగా గత 22 సంవత్సరాలుగా టిజివి గ్రూప్ ద్వారా ప్రారంభించిన దుర్గామాత నిమజ్జనాలను నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నారని అన్నారు. దుర్గామాత దయ వల్ల మన జిల్లాలోరైతులకు ఆశజనకంగా మంచి వర్షాలుపడి పాడిపంటలతో తులతూగాలని ఆ దుర్గామాతను కోరుకున్నట్లు తెలిపారు. టిజివి కళాక్షేత్రం వారి ద్వారా భక్తులను ఆకర్శించేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి, డిఎస్పీ బాబు ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ రవీ ంద్రబాబులు పాల్గొన్నారు.

## వేంపెంటలో నేలవాలిన.. వరి పైరు

**- ఆందోళనలో అన్నదాతలు**



**పాములపాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:**
పాములపాడు మండల పరిధిలోని వేంపెంట గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి వరిపైరు నేలవాలింది. గ్రామానికి చెందిన విశ్వనాథం అనే రైతు వేంపెంట నుండి వెలుగోడు వెళ్లె రహదారిలో 3 ఎకరాల వరిపంట సాగుచేశారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వరిపంట సాగుచేయగా పంట చేతికి వచ్చే సమయంలో వరిపైరు నేలవాలడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మండలంలో వేంపెంట, పాములపాడు, కంబాలపల్లి, మద్దూరు. రుద్రవరం, జూటూరు తదితర గ్రామాల్లో వరిపైరు వందలాది ఎకరాల్లో సాగుచేశారు. ప్రతియేటా ప్రకృతి వైఫరిత్యాల వల్ల పంట నష్టం వాటిల్లడంతో రైతులు ఏమిచేయాలో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతాంగం కోరుతున్నారు.



# దేవరగట్టులో.. ఆగని కర్రల సమరం..!

(మొదటి పేజీ తరువాయి ) :
కాగడాలు, దివిటీలతో నెరణికి,నెరణికి తాండ, కొత్తపేట,ఎల్లార్తి గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామప్రజలు కర్రలతో సమరానికి సై అంటూ ఉరకలేస్తూ గట్టుపైకి చేరుకున్నారు. శ్రీ మాళమల్లేశ్వరస్వాముల కళ్యాణ మహోత్సవం అనంతరం ఒంటిగంట ప్రాంతంలో కొండపై నుండి పాదాల కట్ట వద్దకు ఉత్సవ పల్లకిని ఊరేగింపుగా(జైత్రయాత్ర) తీసుకొచ్చారు. మణి,మల్లాసుర అనే రాక్షసుల బారి నుండి రుషులు తమనురక్షించుకునే క్రమంలో మాళవి మల్లేశ్వరులను ఆశ్రయించి రాక్షసులను అంతమొందించిన పిమ్మట విజయబావుట ఎగరేస్తూ మాలమల్లేశ్వరుల కళ్యాణోత్సవ జైత్రయాత్ర నిర్వహించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. ప్రతి ఏట జరిగే ఈ జైత్రయాత్రలో చెదురు ముదురు సంఘటనలు మినహా ఎలాంటి ప్రాణ నష్టం జరుగకపోవడంతో పోలీసులు ఊపిరిపీల్చు కున్నారు. ముళ్ల బండవద్ద ఉన ్న రక్తపడి వద్ద గొరవయ్య రక్తపుబొట్టు చిందించడంతో జైత్రయాత్రకు తెరపడింది.

**ఉత్సవ మూర్తుల కోసం పాలబాస :**
దేవరగట్టు శ్రీ మాళవిమల్లేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను దక్కించుకోవడానికి నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామాల భక్తులు అర్ధరాత్రి డొల్లనబండ వద్ద పాలబాస చేశారు. ఉత్సవ మూర్తుల జైత్రయాత్ర సందర్భంగా ఎలాంటి వర్గ విభేదాలు,వైషామ్యాలు,వ్యక్తిగత కక్షలకు తావు లేకుండ ఉండేందుకు దైవసాక్షిగా ప్రమాణం చేశారు. ఉత్సవ నిర్వాహక కమిటీ ప్రతినిధులు జిల్లా ఎస్పి బిందుమాధవ్ ఐపిఎస్, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ల పర్యవేక్షణలో జైత్రయాత్ర కోసం బండారు ఇచ్చి అనుమతి పొందారు.

**వైభవంగా కళ్యాణ మహోత్సవం :**
శ్రీ మాళమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాల సందర్భంగా దేవరగట్టు ప్రాంగణంలోని దేవాలయాలన్నీ విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉన్నతాధికారుల అనుమతి అనంతరం మూడు గ్రామాలకు చెందిన భక్తులు దుర్రు గొపరక్ అంటూ పెద్దసంఖ్యలో రింగుకర్రలు పట్టుకొని భక్తులు గట్టుపైకి పరుగులు తీశారు. అక్కడ శ్రీ మాలమ మ్మకు,శ్రీ మల్లయ్యకు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవం నిర్వహించారు. విశేష పూజల అనంతరం స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి గిరిపై నుండి సింహాసన కట్టవద్దకు తీసుకొచ్చారు. స్వామి వారి పల్లకిని ఊరేగింపుగా తీసుకెళ్తున్న క్రమంలో మూడు గ్రామాల భక్తులు ఒకవైపు,మిగిలిన గ్రామాల ప్రజలు మరోవైపు ఉత్సవ మూర్తులను దక్కించుకోవడానికి కర్రలతో తలపడ్డారు. ఈ క్రమంలో 95మంది భక్తులకు గాయాలు కాగా 15మంది లక్ష్మన్న కురుకుంద,శేషు కురుకుంద,శ్రీనివాసులు హులేబీడు,షేక్‌షా అత్తిబెళగల్,మల్లికార్జున,మాణిక్యరెడ్డి,రంగస్వామి,నరసింహ,బాబునాయక్,తిమ్మయ్య, నిజాం, కుమార స్వామి,నరసింహ,లక్ష్మితో పాటు మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర గాయాలైన వారికి దేవరగట్టులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం నుండి కర్నూలు,బళ్లారి,ఆదోని,ఆలూరు ఆసుపత్రులకు వైద్యులు రెఫర్ చేశారు. స్వామి వారి పల్లకి గిరి కిందనున్న ఎదురు బసవన్న గుడికి చేరుకోగానే కర్రల సమరానికి తాత్కాలికంగా తెరపడింది. అక్కడి నుండి భక్తులు స్వామి వారి పల్లకిని తీసుకొని పాదాల గట్టు,రాక్షస పడ చేరుకొని అక్కడ గొరవయ్య తన తొడ నుంచి మణి,మల్లాసుర రాక్షసులకు దోసెడు రక్తాన్ని నైవేధ్యంగా సమర్పించారు. అక్కడ నుండి జమ్మిచెట్టు వద్ద ప్రత్యేక పూజల అనంతరం స్వామి వారి పల్లకిని ఎదురు బసవన్న గుడికి చేర్చారు.

**భవిష్యవాణి వినిపించిన గిరిమల్లయ్యస్వామి :**
ఉత్సవమూర్తులను పాదాలగట్టు,శమీవృక్షం,రక్తపడి వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం పల్లకిని ఎదురు బసవన్నగుడి వద్దకు తీసుకొచ్చారు. ఆక్కడ ఆలయ పూజారి గిరిమల్లయ్య స్వామి భవిష్యవాణి (కార్ణికం) కన్నడ భాషలో వినిపించారు. ఈ ఏడాది (దేశక్కే మల్లిగ ఉవ్వ చెల్యాల) ఈ ఏడాది తెల్ల పంటలు బాగా పండుతాయని దేశ ప్రజలందరు ఆరోగ్యంగా,సుభిక్షంగా ఉంటారన్నారు. (చిత్త ధ్యాన మాడబేకు) ప్రజలు అందరు దైవ చింతనతో మెలగాలి, (గంగి వలదండిగె నింతో బరుత్తాల) ఈ ఏడాది వర్షాలు సంవృద్దిగా కురుస్తాయని వరదలు,తుఫాన్లు రావొచ్చని వినిపించారు. పత్తి రూ.,6,700లు,జొన్నలు రూ.3,400లు,3-6,6-3 (ఆధితు) ధరలు ముందుగా భారీగా పెరిగి మల్లి తగ్గుతాయన్నారు. అనంతరం మరోమారు కర్రల సమరం నిర్వహించారు. ఉత్సవ మూర్తులు పల్లకిలో సింహాసన కట్టవద్దకు చేరిన వెంటనే గొరవయ్యలు దుర్రుగొబరక్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీంతో బన్ని జైత్రయాత్ర విజయవంతంగా ముగిసింది. కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్కారెడ్డి,ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌లు బన్ని జైత్రయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ప్యాలకుర్తి తిక్కారెడ్డి,ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి అభివృద్దికి కృషి చేస్తానన్నారు. దేవరగట్టు విషయాన్ని సిఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి బిటిరోడ్డు, నీటి సదుపాయం,అధికారులు,మీడియా ప్రతినిధులకు వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, డిఎస్పీ వెంకటరామయ్య,ఆలూరు సిఐ శ్రీనివాసనాయక్,హొళగుంద తహశీల్దార్ ప్రసాద్‌రాజు,ఎస్ఐలు బాల నరసింహులు,వెంకట నరసింహులు,చంద్ర,ఆదోని డివిజన్‌లోని రెవెన్యూ అధికారులు,మెడికల్,ఆర్‌డబ్ల్యుఎస్,ట్రాన్స్ కో అధికారులు, హొళగుంద పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, నెరణికి విఆర్ఓలు నాగరాజు, దామోదర్, ప్రహ్లద్, సతీష్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రశాంతంగా ముగిసిన బన్ని ఉత్సవాలు : జిల్లా ఎస్పీ బిందు మాధవ్**
రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాళమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలు ప్రశాంతంగా ముగిశాయని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్ అనా న్నరు. ఈ సందర్భంగా ఎస్పీ విలేకర్లతో మాట్లాడుతూ గత పదిరోజుల నుండి దేవరగట్టు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో బన్ని ఉత్సవాలపై రెవెన్యూ,పోలీస్ శాఖల ఆధ్వర్యంలో రింగుకర్రలకు స్వస్తిపలకాలని ప్రతిఒక్కరు తమ కుటుంబంతో బన్ని పండుగను సంతోషంగా జరుపుకోవాలని అవగాహన కల్పించారన్నారు. ఈ ఏడాది బన్ని ఉత్సవాల కోసం 800మందితో భారీ పోలీస్ బందోబస్తు చేపట్టామన్నారు. 100సిసి కెమెరాలు,ఐదు డ్రోన్ కెమెరాలు,ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసి దేవరగట్టులో ప్రత్యేక నిఘా చేపట్టామన్నారు.

## పల్లె పండుగ..గ్రామాలన్నీ నిండుగ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** అనుమతులకు కలెక్టర్లకు ఆదేశాలు జారీజారీ చేసినట్లు తెలుస్తోంది.. ఉపాధి హామీ పథకం కింద రూ.4500 కోట్ల పనులను చేవడుతున్నట్లు సమాచారం..

**సంక్రాంతి లోపు పూర్తి చేయండి: ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్..**
కాగా ఆమోదం లభించిన పనుల్లో ఇప్పటికే కొన్ని పనులు ఆయా జిల్లాల్లో ప్రారంభమయ్యాయి.. మిగిలిన పనులను టెండర్ల ద్వారా పూర్తి చేసి కాంట్రాక్టర్లతో ఒప్పంద దశలో ఉన్నట్లు తెలుస్తోంది.. ఈ పనులను ఈ నెల 14వ తేది నుంచి 20వ తేదివరకు పండుగ వాతావరణంలో ప్రారంభించాలని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది.. వీటి నిర్మాణ పనులువచ్చే 2025 సంక్రాంతి నాటికి పూర్తి చేస్తే గ్రామాల్లో ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందని, ఆవిధమైన చర్యలుతీసుకోవాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సూచించారు.. ఈమేరకు జిల్లా యంత్రాంగం కసరత్తు మొదలు పెట్టింది..ఇందులో భాగంగానే జిల్లాలోని ప్రతి మండలంలో ఎంపీడీవో నేతృత్వంలో గ్రామాల వారీగా కార్యక్రమాలునిర్వహించేందుకు ప్రణాళికలను సిద్దం చేసారు. దీంతో ఏ తేదిలో ఏ గ్రామం అనే విషయాన్ని తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు నివేధికను అందించినట్లు తెలిసింది.. ఏది ఏమైనప్పటికీ పల్లె పండుగ కార్యక్రమం విజయవంతం చేసేందుకు జిల్లా అధికారులు రంగంలోకి దిగారు..

## వైసీపీ కార్యకర్త కుటుంబ సభ్యులను పరామర్శించిన కాటసాని ఓబుళరెడ్డి



**బనగానపల్లె, అక్టోబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని వైసీపీ కార్యకర్త సయ్యద్ హాజీ హుస్సేన్ గతనెల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. ఈ మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తనయుడు, వైసీపీ యువనాయకులు కాటసాని ఓబుళరెడ్డి ఆయన నివాసానికి చేరుకుని హాజీ హుస్సేన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కాటసాని ఓబుళరెడ్డి వెంట వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## బనగానపల్లెలో ఘనంగా దసరా వేడుకలు

**– భక్తులతో కిక్కిరిసిన దేవాలయాలు – శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు**
**– నందవరం చౌడేశ్వరి సన్నిధికి పోటెత్తిన భక్తులు – వేడుకగా దుర్గామాత విగ్రహ ఊరేగింపు**
**– అమ్మవారికి మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి ప్రత్యేక పూజలు**



**బనగానపల్లె, అక్టోబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పరిసర గ్రామాల్లో శరన్నవరాత్రి దసరా వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. చివరి రోజైన విజయదశమి పర్వదినం సందర్భంగా ఆలయాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోని కాశివిశాలాక్షి ప్రతిరూపమైన నందవరం శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి భక్తులు పోటెత్తారు. అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరిదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. సాయంత్రం ఆలయం ఎదురుగా ఉన్న శమీ వృక్షానికి ఆలయ పాలక యంత్రాంగం ఆధ్వర్యంలో వేదమంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున గ్రామస్థులు ఆయుధ పూజ, శమీ వృక్షానికి పూజలు చేశారు. బనగానపల్లె పట్టణంలో వేకువజాము నుంచే శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, శ్రీ వాసవి కన్యకాపరమేశ్వదేవి ఆలయం, శ్రీ సుంకులమ్మ దేవాలయం, యాగంటిపల్లె శ్రీ షిరిడి సాయి ఆశ్రమం, రవ్వలకొండ సమీపంలోని చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవాలయంతోపాటు పలు రామాలయాలకు వెళ్లి భక్తులు పూజలు నిర్వహించారు. పట్టణంలో ఈ ఏడాది గణేష్ విగ్రహ ప్రతిష్ఠ తరహాలో పలు చోట్ల దుర్గాదేవి మండపాలు ఏర్పాటుచేసి ఘనంగా నవరాత్రి మహోత్సవాలు నిర్వహించారు. విజయదశమి రోజున సాయంత్రం విగ్రహాలను మేళతాళాల మధ్య డీజే, సంగీత వాయిద్యాలతో ఊరేగింపుకు తీసుకువెళ్లి టంగుటూరు రహదారిలోని కైప చెరువులో నిమజ్జనం చేశారు.

**అంగరంగ వైభవంగా దుర్గాదేవి విగ్రహ నిమజ్జనం, ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ :**
దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈనెల 3న పట్టణంలోని పలు కూడళ్లల్లో ఏర్పాటుచేసిన మండపాల్లో కొలువైన దుర్గమ్మ విగ్రహాల ప్రతిమలను విజయదశమి రోజున అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించి కైప చెరువులో నిమజ్జనం చేశారు. ఈ ఏడాది గణేష్ మండపాల తరహాలో కూరగాయల మార్కెట్, కాలేజి మైదానం, బుడగజంగాల కాలనీ ప్రాంతాల్లోని మండపాల్లో భారీ అమ్మవారి విగ్రహాలను కూర్చోబెట్టి తొమ్మిది రోజులు భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. అనంతరం విజయదశమి రోజున సాయంత్రం అమ్మవారి విగ్రహాలను ప్రత్యేక వాహనం పై ఉంచి మేళతాళాలతో, డీజే నృత్యాలతో అమ్మవారి విగ్రహాలను పట్టణంలో ఊరేగింపు నిర్వహించారు. కోలాహలంగా సాగిన ఈ ఊరేగింపులో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. స్థానిక జీఎం టాకీస్ వద్దకు కొనసాగిన అమ్మవారి విగ్రహ ఊరేగింపు రాత్రి టంగుటూరు రహదారిలోని కైప చెరువులో నిమజ్జనం చేయడంతో ముగిసింది. ఊరేగింపులో భాగంగా కాలేజి మైదానంలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహానికి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ వారి కుమారుడు కాటసాని ఓబుళరెడ్డి, కోడలు కాటసాని మేధాశ్రీరెడ్డి ఊరేగింపు వాహనం వద్దకు వచ్చి కాయకర్పూరం సమర్పించి అమ్మవారికి పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

## ఘనంగా వసంతోత్సవం- గ్రామోత్సవం

**– వసంతోత్సవంలో రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్న భక్తులు**



**గడివేముల, అక్టోబర్13, ప్రభాతవార్త ;** దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన గడివేముల లోని ఆర్యవైశ్య కులదైవం శ్రీమత్ కన్యకాపరమేశ్వరి అమ్మవారి వసంతోత్సవ కార్యక్రమం ఆదివారంనాడు ఘనంగా జరిగింది. మంగళవారం ఉదయం అర్చకులు వసంతలక్ష్మి అమ్మవారిని ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించి పల్లకిలో కొలువుదీర్చి ఊరేగింపుగా గ్రామ పురవీధుల్లో వసంతోత్సవం నిర్వహించారు. దారి పొడవునా ఆర్యవైశ్య కుటుంబం ఇళ్ల వద్ద వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కాయ కర్పూరం సమర్పించి అమ్మవారి ఖడ్గాలు చదివి భక్తిని చాటుకున్నారు. ఆర్యవైశ్య సోదరసోదరీమణులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా వసంతోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొంతల మధుసూదన్‌గుప్తా, కార్యదర్శులు, ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడి ఎన్నిక

**గడివేముల, అక్టోబర్13, ప్రభాతవార్త;** గడివేముల మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడిగా కరిమద్దెల గ్రామానికి చెందిన ఉదయగిరి శివయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గడివేముల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బి.మధుసూదనగుప్త తెలిపారు. ఆదివారంనాడు గడివేములలోని స్థానిక అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సోదర సోదరీమణుల సమక్షంలో నూతన గడివేముల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఉదయగిరి శివయ్యను గడివేముల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య సోదరులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఉదయగిరి శివయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

## ఆర్యవైశ్యసంఘం జనరల్ సెక్రటరీకి ఘన సన్మానం



**వెల్దుర్తి,అక్టోబర్13,ప్రభాతవార్త :** వెలురి ్త ఆర్యవైశ్యసంఘం కార్యవర్గ సభ్యులు జనరల్ సెక్రటరీ ఒంగోలుసాయిని ఆదివారం స్థానిక అమ్మవారిశాలలో వెల్దుర్తి ఆర్యవైశ్యసంఘం అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు అధ్యక్షతన ఆర్యవైశ్యసంఘం కార్యవర్గసభ్యులు ఘనంగా సన్మానించారు.ఒంగోలు సాయి జనరల్ సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆయనకు పూలు,శాలువతో ఘనంగా సన్మానించారు.అర్చకులు యార్లపాటి విశ్వనాథశర్మ అర్చకత్వమున అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించి ఆయనకు అమ్మవారి ఆశీర్వచనాలు,తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు,తిరివీధి రాంప్రసాద్, వంశీధర్, తిరివీధి నారాయణ శెట్టి,తిరివీధి వెంకటరమేష్,సముద్రాల వెంకటేశ్వర్లు,అత్తులూరి సుబ్రహ్మణ్యం, అత్తులూరి సుధాకర్,టి.వి.కిషోర్,సముద్రాల సురేష్‌బాబు,తిరివీధి వెంకట సుధీంద్ర, ఎ.క్రిష్ణకిరణ్(ఏపి ఆర్యవైశ్య మహాసభయువజనసంఘం జనరల్ సెక్రటరీ),వెల్దుర్తి ఆర్యవైశ్యసంఘం కార్యవర్గ సభ్యులు, ఆర్యవైవ్యసంఘం జనరల్ సె క్రటరీ ఒంగోలు సాయిప్రసాద్, ఎ.కళ్యాణ్, ఎన్.వి. ఎస్.నూకల వెంకటేష్,ఐడియా శివ,సంపత్,శ్రీధర్,కళ్లమడి రాజ సుగుణాకర్,కళ్లమడి డాక్టర్. సునీల్‌కుమార్,కొ్రటాకాంత్,గోల్డ్‌శేషు,కార్తీక్,సంతోష్,అమ్మవారిశాల శీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవిని దర్శించుకున్న సీఐ కృష్ణయ్య యాదవ్



**బనగానపల్లెరూరల్, అక్టోబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని కొండపేట అమ్మవారిశాలలో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవిని బనగానపల్లె అర్బన్ సీఐ కృష్ణయ్య యాదవ్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ మేరకు సీఐ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను సీఐ కృష్ణయ్య యాదవ్‌కు అందజేశారు. తదనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, శ్రీరామ సుబ్రహ్మణ్యం సీఐ కృష్ణయ్య యాదవ్‌ను దుశ్శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు వేముల రామకృష్ణయ్య, గుండా రవికుమార్, నల్లగట్ల వెంకటేశ్వర్లు, గాధంశెట్టి వేణుగోపాల్, కాసుల జంగంశెట్టి తదితరులు ఉన్నారు.

## డీఎస్పీకి నాయిబ్రాహ్మణ సేవా సంఘం సన్మానం



**బనగానపల్లెరూరల్, అక్టోబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె నాయిబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఎం.మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలోని శ్రీ సీతారామాలయం నందు ఇటీవల అన్నమయ్య జిల్లా రాయచోటి నందు డీఎస్పీగా పదోన్నతి పొందిన ఎం.ఆర్.కృష్ణమోహన్‌ను సంఘం తరుపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు పాతపాడు శ్రీరాములు, డాక్టర్ ఎం.ఆర్.శ్రీనివాసులు,కోశాధికారి పి.వి.శివయ్య, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణయ్య, మద్దిలేటి, మల్లికార్జున, రామమద్దిలేటి, మద్దిలేటి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్దలతో విజయదశమి వేడుకలు



**కొత్తపల్లి, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో విజయదశమి వేడుకలను శనివారం భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని తాండవ మల్లేశ్వరస్వామి ఆలయం నందు దసరా ఉత్సవాలు జరిగాయి. ఉదయం నుంచి దేవతా మూర్తులకు వేకువజాము నుంచే బిందేసేవ కార్య క్రమం, మంగళవాయిద్యాల నడుమ ముందుగా విఘ్నేశ్వరస్వామికి బిందేభిషేకం, కుంకుమార్చన స్వామివార్ల ఉత్సవమూర్తుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసుకున్నారు. అనంతరం పార్వతీదేవి అమ్మవారికి ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం సమయంలో శ్రీతాండవ మల్లేశ్వరస్వామికి ఉత్సవమూర్తుల విగ్రహాలను పల్లకిలో వేయించింపచేసి పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం గ్రామ నలుమూలల ఊరేగింపు చేసి మంగళవాయిద్యాల నడుమ షమి వృక్షం వద్దకు వెళ్లి పెద్దలు, చిన్నలు, యువతులు, యువకులు చెట్టుచుట్టు తిరిగి విశేష పూజలు చేశారు. అర్చకులు షమిచెట్టు విశిష్ట గురించి వివరించారు. షమిచెట్టు ఆకుతెచ్చి పెద్దల ఆశీర్వాదాలు తీసుకొని పండుగను భక్తిశ్రద్దలతో నిర్వహించారు.

## దసరా పండుగ సంధర్భంగా అన్నదానం



**చాగలమర్రి,అక్టోబర్ 13,ప్రభాతవార్త:** దసరా పండుగను పురస్కారించుకొని చాగలమర్రి సమీపంలో ఉన్న చాగలమ్మ గుడి వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చాగలమ్మ ఆలయకమిటీ అధ్యక్షులు గుర్తి నరసింహుడు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ప్రతి సంవత్సరం దసరా పండుగ రోజు చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు.అన్నపురెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, రామతీర్థం కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తికి చేరుకున్న బెంగుళూరు వాసుల పాదయాత్ర



**వెల్దుర్తి, అక్టోబర్13,ప్రభాతవార్త :** కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు రాజాజినగర్ నుంచి తులసి క్రిష్ణ(కాంట్రాక్టర్) బృందం 5గురు సభ్యులతో కలిసి గత 9 రోజుల కిందట బెంగుళూరు నుంచి అయోధ్యకు పాదయాత్ర చేపట్టారు.ఈ పాదయాత్ర ఆదివారం వెల్దురి ్తకి చేరుకుంది.పట్టణ సమీపంలోని అభయాంజనేయస్వామి సర్కిల్ వద్దకు రాగానే అభయాంజనేయస్వామి ఆలయ గురుస్వామి చిన్నరామాంజ నేయులు, విహెచ్‌పి వెల్దుర్తి మండల నాయకులు బికె.తిమ్మయ్యలు వారికి స్వాగతం పలికారు. ఆంజనేయస్వామి ఆలయంలో ఆ యాత్రికుల్లో ముఖ్యులైన తులిసిక్రిష్ణతో పాటు మరొకరికి పూలమాల వేసి,శాలువతో సన్మానించారు.

## అత్యంత వైభవంగా దసరా ఉత్సవం

**చాగలమర్రి,అక్టోబర్ 13,ప్రభాతవార్త:** పట్టణంలో దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కన్యకాపరమేశ్వరి,శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామిని వేలాది మంది భక్తుల మధ్య అమ్మవారి శాల నుండి కన్యకాపరమేశ్వరి ఊరేగింపు స్థానిక బస్టాండు సమీపంలో ఉన్న శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి వారి వద్దకు ఊరేగింపుగా వచ్చారు. శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి ఏరేగింపు అ్మవారి ఊరేగింపును ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు చెన్నకేశవస్వామి కమిటీ ఆధ్వర్యంలో కోలాటాలతో భాజాభజంత్రీలతో వేలాది మంది భక్తుల మధ్య ఊరేగింపు నిర్వహించారు.భక్తులందరికి భోజన వసతి కల్పించారు. కమిటీ సభ్యులు, వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారి గ్రామోత్సవం



**వెలుగోడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రీవాసవీ కన్యకాపరమేవ్వరి అమ్మవారి గ్రామోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విజయదశమి, నవరాత్రులు మహోత ్సవం సందర్భంగా అమ్మవారిని తొమ్మిదిరోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులు దర్శించుకొని భక్తితో పరవశమయ్యారు. నవరాత్రుల్లో భక్తులు ప్రతిరోజు అమ్మవారిని ప్రతే ్యక అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు. ఆదివారం అమ్మవారి విగ్రహామూర్తులను రథంలో మేళతాళాలతో గ్రామోత ్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆర్యవైశ్య మహిళలు రథం వద్ద టెంకాయలు సమర్పించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పొందారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు లాలం సుధాకర్, లాలం కృష్ణ, తల్లం సుమంత్, లాలం శంకరయ్య, లాలం జనార్ధన్ మహిళలు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక



**గడివేముల, అక్టోబర్13, ప్రభాతవార్త;** గడివేముల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియ ఆదివారంనాడు గడివేములలోని స్థానిక అమ్మవారిశాలలో నిర్వహించారు. గడివేముల నూతన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా బి.మధుసూదన్ గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా ఈపూరి రాఘవేంద్ర, ఈపూరి మహేష్‌బాబు, భీమిశెట్టి మల్లికార్జున, నరహరి మల్లికార్జున, కొండా సాయికుమార్, గ్రందే తరుణ్ , రేవూరి షణ్ముఖసాయి, రాచమడుగు రామ్‌సాయి, రేవూరి మల్లికార్జున, డి.హరినాథ్‌బాబు, చాటకొండ సుమన్, పాలూరు లక్ష్మీనారాయణలను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మధుసూదన్‌గుప్తా తెలిపారు.

## ఘనంగా విజయదశమి పర్వదిన వేడుకలు

**పాములపాడ, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** పాములపాడు మండలంలో విజయదశమి పర్వదినాన్ని భక్తులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. మండల పరిధిలోని పాములపాడు, వేంపెంట, భాను ముక్కల, భానకచర్ల, ఎర్రగూడూరు, మద్దూరు,. మిట్టకందాల, చెలిమిల్ల, ఇస్కాలా, జూటూరు తదితర గ్రామాల్లో భక్తిశ్రద్దలతో విజయదశమి పర్వదినాన్ని జరుపుకొని గ్రామదేవతలను వైభవంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అయా గ్రామాల్లో భక్తులు షమి వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు.

## ప్రజాదరణ పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్

**కర్నూలు విద్య, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** అత్యంత ప్రజాదరణ పొందిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ అని టొయోటా కిర్లోస్కర్ మోటార్ అని సేల్స్, సర్వీస్ యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ ప్రీమియం యాక్సెసరీస్ ప్యాకేజీ స్టైల్, స్మార్ట్‌నెస్ సౌకర్యం జోడిస్తుందని తెలిపారు. 2022లో విడుదల నాటి నుండి అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు, అత్యంత ఇంధన సామర్థ్యం, స్థిరమైన మొబిలిటిని అందించడంలో టికెఎం యొక్క నిబద్దతకు చిహ్నంగా దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రతే ్యకస్థానమన్నారు. ఈనెల 31 వరకు దేశంలోని డీలర్‌షిప్‌లలో అందుబాటులో ఉంచబడిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్‌ను ఎంచుకునే కస్టమర్‌ల కోసం రూ.50,817ల విలువైన కాంప్లిమెంటరీ ప్యాకేజిని టికేఎం అందిస్తోందని అన్ని టొయోటా డీలర్‌షిప్‌లలో బుకింగ్‌లు తెరిచి ఉన్నాయన్నాయి. వినియోగదారులు కారును ఆన్‌లైన్‌లో బుక్‌చేసుకోవచ్చు, లేదా వారి సమీప టొయోటా డీలర్‌షిప్‌ని సందర్శించాలని మనోహర్ కోరారు.

## నేటి నుంచి పల్లె పండగ - పంచాయతీ వారోత్సవాలు

**నంద్యాల టెక్కె, 13 అక్టోబర్, ప్రభాతవార్త:** నంద్యాల మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సోమవారం నుండి పల్లెపండగ-పంచాయతీ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుగుణ శ్రీ తెలిపారు. వారోత్సవాలు ఈనెల 14వ తేది నుండి 20వ తేది వరకు వారం రోజుల పాటు నిర్వహించే వారోత్సవాల్లో గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు అంకుర్పారణ, గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద చేపట్టే పనులను పల్లెపండుగ- పంచాయతీ వారోత్సవాలలో ప్రారంభిస్తారని, అలాగే 14వ తేదిన చాపిరేవుల గ్రామంలో ఉదయం 10గంటలకు నిర్వహించే వారోత్సవాల కార్యక్రమంలో మంత్రి ఫరూక్‌తో పాటు ఉన్నతాధికారులు హాజరవుతారని తెలిపారు. ఈనెల 14వ తేదిన చాపిరేవుల, కానాల, అయ్యలూరు గ్రామాల్లో, 15న బిల్లలాపురం, ఎన్.కొత్తపల్లె, 16న పుసులూరు, బ్రాహ్మణపల్లె, 17న పాండురంగాపురం, 18న చాబోలు, భీమవరం, రాయమాల్పురం, మునగాల, 19న పులిమద్ది, పోలూరు, మిట్నాల, గుంతనాల, 20న పెద్దకొట్టాల గ్రామంలో పల్లెపండగ-పంచాయతీ వారోత్సవ కార్యక్రమాలు ఉంటాయని ఎంపీడీఓ తెలిపారు.

## నేటి నుండి పల్లెపండుగ వారోత్సవాలు

**వెలుగోడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త:** నేటి నుండి పల్లెపండుగ వారోత ్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మధుసూధన్‌రెడ్డి తెలిపారు. ఈమేకు వెలుగోడు మండలంలోని 8 గ్రామ పంచాయితీల్లో పల్లెపండుగ పంచాయితీ వారోత ్సవాలు 14-10-2024 నుండి 20-10-2024 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని గ్రామ పంచాయితీలకు సంబంధించి (సచివాలయం మరియు ఉపాధిహామి పథక) సిబ్బంది హాజరుకావాల్సిందిగా అదేశించారు. సంబంధిత సమాచారాన్ని అందరు ప్రజాప్రతినిధులకు, గ్రామ నాయకులకు, గ్రామ పెద్దలకు ముందస్తు సమాచారం తెలియజేసి పల్లెపండుగ పంచాయితీ వారోత ్సవాల కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా అదేశించారు. 14వ తేదిన మాధవరం, 15న రేగడగూడూరు, 16న అబ్దులాపురం, 17న వేల్పనూరు, 18న బోయరేవుల, మోత్కూరు, 19న గుంతకందాల, వెలుగోడు గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించబడునని ఎంపిడిఓ తెలిపారు.

## ్ర విజయదశమిని పురస్కరించుకుని చెంచులక్ష్మి సమేత పావన నరసింహామూర్తికి విశేష పూజలు



**బనగానపల్లె, అక్టోబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ సమీపంలో గల చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవస్థానం నందు శనివారం విజయదశమి పండుగను పురస్కరించుకుని చెంచు అమ్మవారికి, పావన నరసింహస్వామికి విశేషంగా పూజలు నిర్వహించినట్లు దేవస్థాన వ్యవస్థా ్థపక అధ్యక్షులు, ధర్మకర్త, నిర్మాణకర్త, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహామూర్తి తెలిపారు. ఈ సందర్భంగా బాలిశెట్టి పావన నరసింహామూర్తి మాట్లాడుతూ ఉదయం నుంచే నవనరసింహ, నవగ్రహాలకు, పుట్టుశిల, స్వయంభు శివలింగానికి, పుట్ట నాగులకు, శ్రీకృష్ణులకు గర్భగుడిలో ఉన్నటువంటి శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తులసిదళాలతో అర్చనలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పైపుల బెడదల రామచంద్రారెడ్డి, రమణారెడ్డి, దస్తగిరి, ప్రొద్దుటూరు మోహన్, కడప మునికుమార్, బనగానపల్లె మండల భక్తులు, వివిధ మండలాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

## వెల్దుర్తిలో ఘనంగా దసరా వేడుకలు

**– వెల్దుర్తి పట్టణంలో ఘనంగా వసంతోత్సవం..**
**– శ్రీ వాసవికన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారు ఉత్సవ విగ్రహం ఊరేగింపు..**



**వెల్దుర్తి, అక్టోబర్13,ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో శనివారం విజయదశమి(దసరా) పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలంలోని ఆయా గ్రామాల్లో వెలసిన అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.జమ్మిచెట్టు వద్దకు వెళ్లి జమ్మి ఆకుతో పెద్దలను కలిసి వారి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక అమ్మవారి శాలలో వెల్దుర్తి ఆర్యవైశ్యసంఘం అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు అధ్యక్షతన ఆర్యవైశ్య సంఘం కార్యవర్గసభ్యులు అమ్మవారికి అర్చకులు వై.విశ్వనాథ్‌శర్మ అర్చకత్వమున ప్రత్యేక పూజలు చేశారు.అదేవిధంగా శ్రీవాసవికన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారికి జనరల్ సెక్రటరీ ఒంగోలు సాయి(పోస్టల్ ఏజెంట్,నగరూరు.నగేష్ గుప్త(టి.గోకులపాడు) అమ్మవారికి పూజలు చేశారు.భువనగాయత్రిమాత ఆలయంలో అమ్మవారికి అర్చకులు బాలక్రిష్ణస్వామి అర్చకత్వమున భువనగాయత్రిమాత అమ్మవారికి కుంకుమార్చన,అభిషేకంతో పాటు పూజలు చేశారు.బ్రహ్మగుండంలో యార్లపాటి శ్రీధర్‌శర్మ అర్చకత ్వమున అమ్మవారికి,వెల్దుర్తి పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారికి,పాతబస్టాండ్ సమీపంలో ప్రతిష్టించిన దుర ్గమాత విగ్రహానికి, మండలంలోని వివిధ గ్రామాల్లోని అమ్మవారికి చిన్నారులు మొదలుకొని యువకులు, కొత్తజంటలు, వృద్దులు(భక్తులు) దర్శించుకొని మొక్కుతీర్చుకున్నారు.

**-వెల్దుర్తి పట్టణంలో ఘనంగా వసంతోత్సవం..**
స్థానిక అమ్మవారిశాలలో ఆదివారం నిర్వహించిన వసంతోత్సవం సందర్భంగా వెల్దుర్తి ఆర్యవైశ్యసంఘం అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు అధ్యక్షతన ఆర్యవైశ్యసంఘం కార్యవర్గసభ్యులు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని శ్రీ వాసవికన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారు ఉత్సవ విగ్రహాంను రథంపై కూర్చొబెట్టి పట్టణ పురవీధుల్లో ఊరేగింపు చేశారు.అదేవిధంగా ఆర్యవైశ్యసంఘం నాయకులు వారి కటుంబసభ్యులతో కలిసి నృత్యాలు చేస్తూ ముందుకు సాగారు.పాతబస్టాండ్‌లో ఎ.క్రిష్ణకిరణ్(ఏపి ఆర్యవైశ్య మహాసభ యువజనసంఘం జనరల్ సెక్రటరీ) చేసిన కర్రసాము అందరిని అలరించింది.ఈ ఊరేగింపు పోలీస్‌స్టేషన్ మీదుగా తిరిగి అమ్మవారిశాలకు చేరుకుంది.అనంతరం అమ్మవారిశాలలో భక్తులకు తిరివీధి లక్ష్మణస్వామి(పోస్టల్ ఏజెంట్) కుటుంబసభ్యులతో కలిసి విందును ఏర్పాటుచేశారు.ఈ కార్యక్రమంలో అపధర్మ అధ్యక్షులు సముద్రాల శ్రీరాములు,తిరివీధి రాంప్రసాద్,వంశీధర్,తిరివీధి నారాయణ శెట్టి,తిరివీధి వెంకటరమేష్,సముద్రాల వెంకటేశ్వర్లు,అత్తులూరి సుబ్రహ్మణ్యం,అత్తులూరి సుధాకర్,టి.వి.కిషోర్,సముద్రాల సురేష్‌బాబు,తిరివీధి వెంకట సుధీంద్ర,ఎ.క్రిష్ణకిరణ్(ఏపి ఆర్యవైశ్య మహాసభయువజనసంఘం జనరల్ సెక్రటరీ),వెల్దుర్తి ఆర్యవైశ్యసంఘం కార్యవర్గ సభ్యులు, ఆర్యవైవ్యసంఘం జనరల్ సె క్రటరీ ఒంగోలు సాయిప్రసాద్,ఎ.కళ్యాణ్,ఎన్.వి.ఎస్.నూకల వెంకటేష్, ఐడియా శివ,సంపత్,శ్రీధర్,కళ్లమడి రాజ సుగుణాకర్,కళ్లమడి డాక్టర్.సునీల్‌కుమార్, కొ్రటాకాంత్, గోల్డ్‌శేషు,కార్తీక్,సంతోష్,అమ్మవారిశాల శీను తదితరులు పాల్గొన్నారు.

# నేడు లాటరీ పద్ధతిలో మద్యం దుఖాణాల ఎంపిక

– డిప్‌లో అదృష్ట జాతకులెవ్వరో...!

**కోడుమూరు, అక్టోబర్ 13, ప్రభాతవార్త :** రాష్ట్రంలో గత ఐదేళ్ల తరువాత తిరిగి ప్రైవేట్ మద్యం అమ్మకాల ప్రక్రియను ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. గతంలో మాదిరిగానే మద్యం దుఖాణాలకు గెజిట్ నెంబర్ల ద్వారా ఆశావాహుల నుంచి ధరఖాస్తు చేసుకునే అవకాశాలు కల్పించింది. దుఖాణాలకు ధరఖాస్తు చేసుకునే వారి నుంచి ఒక్కొక్క ధరఖాస్తు రుసుంను 2 లక్షల రూపాయలకు నిర్ణయించి ఆశావాహుల నుంచి నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 1వ తేది నుంచి 11వ తేది వరకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. కోడుమూరు ఎక్సైజ్ పరిధిలో ఏర్పాటు చేసిన 14 మద్యం దుఖాణాలను ఏర్పాటు చేయగా వీటికి భారీ స్థాయిలో ఆశావాహులు 507 ధరఖాస్తులను నమోదు చేసుకొని రాష్ట్ర స్థాయిలోనే కోడుమూరు రెండవ స్థానం సాధించినట్లు తెలుస్తోంది. ధరఖాస్తు నమోదు మొదట్లో మందకొడిగా సాగినా .. ఆ తరువాత రోజు నుంచి ధరఖాస్తుల నమోదు ఊపందుకున్నాయి. వీటి ఎంపిక కార్యక్రమాన్ని జిల్లా స్థాయి ఉన్నతాధికారుల సమక్షంలో లాటరీ పద్ధతిలో జరిగే ఎంపిక కార్యక్రమంలో ధరఖాస్తు చేసుకున్న ఆశావాహుల జాబితాలో ఎవ్వరిని వరిస్తుందో .. సోమవారం నాటితో తెలిపోనుంది.లాటరీ పద్ధతిలో మద్యం దుఖాణాల ఎంపిక చేస్తాం : ఈ నెల 16వ తేది నుంచి ప్రారంభమయ్యే ప్రైవేట్ మద్యం దుఖాణాల ఎంపిక కార్యక్రమాన్ని మద్యం దుఖాణాలకు ధరఖాస్తు చేసుకున్న వాటికి 14వ తేదిన లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తున్నామని కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ మంజుల పేర్కొన్నారు. ఈ కార ్యక్రమాన్ని కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నామని, కార్యాలయంకు ఉదయం 8.00 గంటల సమయానికి ధరఖాస్తు దారులు చేరుకోవాలని సూచించారు.

## ఎమ్మిగనూరు,కోడుమూరు రహదారిలో గుంతలను పూడ్చిన టీడీపీ నాయకులు



**గోనెగండ్ల అక్టోబరు 13 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు,కోడుమూరు ప్రధాన రహదారిలోని వేముగోడు గ్రామ సమీపంలో రోడ్డుకు పడిన పెద్ద గుంతలను వేముగోడు,తిప్పనూరు గ్రామ టీడీపీ నాయకులు కంకర,మట్టి ఇటుకలను ఆదివారం వేసి పూడ్చివేశారు.శనివారం బళ్లారికి చెందిన ఇక కుటుంబం ఈ దారి లో వెలుతు గుంత కారణంగా కారు అదుపు తప్పి పక్కనే ఉన్న పొలంలో పడిపోయింది. దీంతో వాహనంలో ఉన్న వారికి తీవ్రగాయలయ్యాయి.దీంతో వేముగోడు,తిప్పనూరు గ్రామ టీడీపీ నాయకులు స్పందించి ప్రమదకరంగా ఉన్న గుంతలను పూడ్చి తాత్కాలికంగా మరమ్మత్తులు చేశారు.దీంతో వాహన దారులకు కొంత మేలు జరిగింది. ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి ఎమ్మిగనూరు నుంచి కోడుమూరు వరకు ఉన్న గుంతలను పూడ్చాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రాబోయే వర్షాలకు తీసుకోవలసిన ముందుస్తు జాగ్రత్తలపై అవగాహన-ఏడీఏ

**గోనెగండ్ల అక్టోబరు 13 ప్రభాతవార్త :**

వాతావరణ శాఖ ద్వారా తెలిపిన సమాచారం మేరకు ఈ నెల 16వ తేది వరకు వర్ష సూచన ఉంది. రైతులు ముందుస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రస్తుత పంటలను కాపాడుకోవాలని ఎమ్మిగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు యస్.మహమ్మద్ ఖాద్రి తెలిపారు.వరిలో వర్షం ఎక్కువైతే పొలాల్లో నీరు నిలబడకుండా బయటికి పంపాలి.వీలైనంత వరకు ఇప్పుడు పైపాటి ఎరువులు వేసుకోకూడదని అన్నారు.అవసరం అయితే వర్షం తర్వాత పైపాటి ఎరువులు వేసుకోవాలని తెలిపారు.అలాగే వేరుశనగ పంట కోతలు పూర్తి అయి ఉంటే వేరుశగన కాయలు తడవకుండా టార్పాల్‌తో కప్పి ఉంచుకోవాలని అన్నారు.ఒక వేళ కోతకు సిద్ధంగా ఉంటే వర్షం తగ్గిన తర్వాత కోతలు చేసుకోవాలని అన్నారు.పత్తి పంటలో పత్తి తీతలు చివరి దశలో ఉన్నాయి కాబట్టి ఈ చివరి తీతలు వాయిదా వేసుకోవాలని,లేదా త్వరగా చివరి పత్తితీత పూర్తి చేసుకోవాలన్నారు.తీసుకొన్న పత్తి వర్షంలో తడవకుండా కాపాడుకోవాలని తెలిపారు.అలాగే పప్పుశనగ వీలైనంత పప్పు శనగ,వర్షాలు తగ్గిన తర్వాత విత్తుకుంటే మంచిదని అన్నారు.పప్పు శనగ పంటను అక్టోబరు 15 తర్వాత వితుకుంటే మంచిది తెలిపారు.అలాగే కంది పంట ప్రస్తుతం మొగ్గ నుండి పూత దశలో ఉంది.కాబట్టి వర్షాలు ఎక్కువై ఎక్కడైనా పొలాల్లో నీరు నిలబడితే వెంటనే పొలం గట్లను తెంచి నీటిని బయటికి పంపాలి,లేకపోతే వేరు కుళ్ళు,ఎండు తెగులు ఆశించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఆహ్వాన వాలీబాల్ క్రీడా పోటీలు ప్రారంభం

: విశాఖపట్నం, గుంటూరు పలు ప్రాంతాల నుంచి తరలి వచ్చిన క్రీడాకారులు
: స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ఆధ్వర్యంలో క్రీడాకారులకు ప్రోత్సహం
: నేడు ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా బహుమతులు



**ఆత్మకూరు, అక్టోబర్13, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి వాలీబాల్ క్రీడలను శనివారం పట్టణంలోని ప్రభుత్వ క్రీడా మైదానంలో క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి పార్టీకి చెందిన మైనార్టీ రాష్ట్ర నాయకులు నాగూర్‌ఖాన్, స్పోర్ట్స్‌క్లబ్ ముఖ్య గౌరవ సలహదారుడు రేడియం నూర్, వెన్నా శ్రీధర్‌రెడ్డి, మోటర్ షఫివుల్లాలు హజరై రాష్ట్ర స్థాయి ఆహ్వాన వాలీబాల్ క్రీడలను ప్రారంభించారు. మొదటి రోజు విశాఖపట్నం, విజయవాడ, పల్నాడు, సత్తెనపల్లి జిల్లాలకు సంబందించిన మహిళ క్రీడాకారులు హజరై మొదటి రోజు నాలుగు టీమ్‌లు క్రీడల కోసం పోటీపడ్డారు. నేడు పురుషుల క్రీడాకారులు వాలీబాల్ పోటీలో క్రీడలు ఆడేందుకు సిద్దమవుతున్నారని వివరించారు. స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా ఆధ్వర్యంలో శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ఈ క్రీడలను నిర్వహించిన్నట్లు తెలిపారు. ఆత్మకూరు పట్టణం క్రీడాకారులకు నిలయంగా ఉండడంతో ఎన్నో సంవత్సరాల నుంచి స్పోర్ట్స్‌క్లబ్ ఏర్పాటు చేసి క్రీడాకారులో దాగి ఉన్న నైపుణ్యానాన్ని వెలికి తీసి జిల్లా స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులకు స్పోర్ట్స్‌క్లబ్ అండగా ఉంటుందని అన్నారు. ఈ వాలీబాల్ క్రీడలో మహిళ క్రీడాకారులకు కోచ్ రైల్వే కృష్ణయాదవ్ పర్యవేక్షణ చేస్తూ క్రీడాకారులకు ఉత్సహంను అందించారు. ఎంతో మంది క్రీడాకారులకు ఆత్మకూరు పట్టణంలో స్పోర్ట్స్‌క్లబ్ అందిస్తున్న సేవలపై పలువురు క్రీడాకారులు ప్రశంసలు కురిపించారు. నేడు చివరి రోజు కావడంతో గెలుపొందిన క్రీడాకారులకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చేతుల మీదుగా క్రీడాకారులకు బహుమతులు అందజేయనున్నట్లు స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా వివరించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్‌క్లబ్ బృందం ఆసిప్‌బేగ్, జూనైద్‌బాషా, కమిటి సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## వర్గీకరణ అమలు ఆలస్యమైతే మరో ఆందోళన తప్పదు..

:–పత్తికొండలో జరిగే జిల్లా సమీక్షను జయప్రదం చేయండి..
:–ఎంఎస్‌పి జిల్లా ప్రతినిధి దుర్గప్ప మాదిగ..



**కోసిగి, అక్టోబరు 13, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ అమలు చేసే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలస్యం చేస్తే ఎంఆర్‌పియస్ ఆధ్వర్యంలో మరోసారి పెద్ద ఎత్తునఆందోళన చేపట్టడం జరుగుతోందని ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు దుర్గప్ప అన్నారు..ఈ నెల 15న పత్తికొండలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఎంఎస్‌పి, ఎంఆర్‌పియస్ సమీక్షా సమావేశంను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం కోసిగిలోని దుర్గమ్మ గుడిఆవరణంలో సమావేశం నిర్వహించారు.. ఎంఆర్‌పియస్ మండల అధ్యక్షులు చింతకుంట సామెల్ అధ్యక్షతన నిర్వహించిన ఈసమావేశంలో దుర్గప్ప మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి ఎబిసిడి వర్గీకరణకు మాదిగ ముద్దుబిడ్డ మందకృష్ణన్న నేతృత్వంలో చేపట్టినఉద్యమంతో మాదిగల కల సాకారం కాబోతుందన్నారు.. దేశ ప్రధాని నరేంద్రమోడి స్వయంగా వర్గీకరణకు ఆమోదం తెలిపాడన్నారు..అయితే రాష్ట్రాలు మాత్రం ఈ వర్గీకరణకు సంబంధించి ఎలాంటి మౌలిక సూత్రాలను అమలు చేయకుండా ఆలస్యం చేస్తున్నాయన్నారు..కావున వెంటనే రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ వర్గీకరణ విషయంలో అలసత్వం వీడి వెంటనే వర్గీకరణ అమలుకు చర్యలు తీసుకోవాలని,లేనిచో జరిగే పరిణామాలకు ఎవరు కూడా బాధ్యులు కారన్నారు.. ఇక ఈ నెల 15వ తేదిన పత్తికొండలో జిల్లా స్థాయి సమీక్షాసమావేశం నిర వ్హించడం జరుగుతోందని, ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధికార ప్రతినిధి దుడ్డు రామకృష్ణ మాదిగ హాజరవుతున్నారని, కావున మంత్రాలయం నియోజకవర్గంలోని నాలుగు మండలాల మాదిగ బిడ్డలు ఈ సమీక్షా సమావేశానికి తప్పకుండా హాజరు కావలెనని కోరారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పియస్ మండల అధికార ప్రతినిది మొండి నరసింహులు మాదిగ,నరసయ్య, కోడి ఉరుకుందు, అంజి, హనుమంతు, పాల్గొనా న్నరు..

## బంగారమ్మవ్వను దర్శించుకున్న టిడిపి నాయకులు

**రచ్చుమర్రి(మంత్రాలయం), అక్టోబర్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో వెలసిన భక్తుల ఇలవేల్పు శ్రీబంగారమ్మవ్వను టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరుడు నల్లగౌను రఘునాథ్‌రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.విజయదశమి పర్వదినం సందర్భం గా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు.మహా మంగళ హారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు.నియోజకవర్గ ప్రజలను పాడిపంటలతో.ఆయురారోగ్యాలతో దీవించాలని అమ్మవారిని వేడుకున్నారు.వీరివెంట టిడిపి నాయకులు పోలి వీరేష్,శివ తదితరులు ఉన్నారు.



## కష్టజీవుల రాజ్యం ఏర్పడితేనే పేదల సమస్యలు పరిష్కారమవుతాయి - సిపిఎం



**పగిద్యాల, అక్టోబరు 13,ప్రభాతవార్త :** కష్టజీవుల రాజ్యం ఏర్పడితేనే పేదల సమస్యలు పరిష్కారమవుతాయనీ సిపిఎం డివిజన్ నాయకులు పి.పక్కీర్‌సాహెబ్.బాబు అన్నారు. అదివారం పగిద్యాల మండలం బీరవోలు గ్రామంలో సిపిఎం పార్టీ శాఖ మహాసభ సందర్భంగా సిపిఎం నాయకుడు ఈదెన్న జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పి.పక్కీర్‌సాహెబ్, డి.బాబు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కానీ రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వంకానీ తమ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నాయి తప్ప పేదల ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఏమాత్రం శ్రద్ద చూపడం లేదనీ ఫలితంగా నిత్యవసర సరుకులు ధరలు పెరగడంతో ప్రజల ఆదాయాలు పెరగకపోవడంతో పేదరికం మరింత పెదరిక పెరిగిపోతుందన్నారు. గ్రామంలో డ్రైనేజి సిసిరోడ్లు లేక చిన్నపాటి వర్షానికి బురదమయం అవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురుతున్నారన్నారు. పొదుపు లక్ష్మి గ్రూపుకార్యాలయం పక్కన డప్పింగ్ యార్డు తరహా చెత్త చెదారం వేయడంతో అక్కడ నుండి దుర్వాసన వెదజల్లుతుందన్నారు. సమస్యలను పరిష్కరించాలనీ కోరుతూ తీర్మాణం చేశారు. ఈకార్యక్రమంలో అనంతరం సిపిఎం శాఖ కార్యదర్శి బి.మునిస్వామిని ఏకగ్రీవంత ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో తిక్కస్వామి, డి.వెంకటేశ్వర్లు, ప్రభాకర్, గిడ్డయ్య, షేక్‌షావలి, తహర్‌బాష, బి.వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ విజేతలకు బహుమతులు పంపిణి



**చాగలమర్రి, అక్టోబర్ 13,ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా చాగలమర్రి బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు జరుగుతున్న రాయలసీమ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ పోటీల విజేతలకు బహుమతులను పంపిణి చేశారు. ఈ సంధర్భంగా విజేతగా బాచుపల్లి జట్టు నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో బాచుపల్లి చాగలమర్రి సిద్దిక్ జట్టుపై 24-26, 25-13, 15-11 స్కోర్ తేడాతో విజయం సాధించింధి. అలాగే మూడవ స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో కార్తీక్ జట్టుపై విజయం సాధించి మూడవ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఆదివారం ఈ జట్ల బహుమతి ప్రధానోత్సవం మొదటి బహుమతి దాత గడడేకారి మొహమ్మద్, రెండవ బహుమతి అలంసా గారి ఖలీల్ మరియు ఆకుల ఇర్షాద్, మూడవ బహుమతి పీడి దాదాపీర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ టోర్నమెంట్ జరగడానికి కారకుడైనటువంటి సిద్దిక్ ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. టోర్నమెంట్‌కు సహాకరించిన ప్రతి ఒక్క దాతకు ఆర్గనైజింగ్ టీం సభ్యులు షరీప్, బార్గవ్, ఆలీ,నరేష్, అబుబకర్, జుబేర్, అల్తాఫ్ షాహిద్, అలెక్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్13 ,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)ఆదివారంనాడు శ్రీ శ్రీ చిలకపాటి వెంకట రంగారావు,ఒంగోలు వారిచే శ్రీశైలవైభవంపై ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ ప్రవచన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## రాబోయే వర్షాలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

–రైతులు అప్రమత్తంగా ఉండండి –ఏవో పవన్ కుమార్



**వెలుగోడు, అక్టోబర్ 13, ప్రభాతవార్తః** వాతారణ శాఖ ద్వారా తెలిపిన సమాచారం మేరకు ఈనెల 16వ తేది వరకు వర్షసూచన వుంది కనుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ప్రస్తుత పంటలను కాపాడుకోవాలని ఏవో పవన్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం వరిపంట పాలుపోసుకునే దశలో ఉన్నందున వర్షం ఎక్కువైతే పొలాల్లో నీరు నిలబడకుండా బయటకు పంపాలి వీలైనంత వరకు ఇప్పుడు పైపాటి ఎరువులు వేసుకోకూడదు. అవసరమైతే వర్షం తగ్గిన తరువాత పైపాటి ఎరువులు వేసుకోవాలని తెలిపారు. వీలైనంతవరకు పప్పు శనగను వర్షాలు తగ్గిన తరువాత విత్తుకుంటే మంచిది. పప్పు శనగ పంటను అక్టోబర్ 15 తరువాత విత్తుకోవాలని ఏవో తెలిపారు. అదేవిధంగా కంది ప్రస్తుతం మొగ్గ నుండి పూత దశలో ఉంది వర్షాలు ఎక్కువై ఎక్కడైనా పొలాల్లో నీరు నిలబడితే, పొలం గట్లు తెంచి నీటిని బయటకు పంపాలి. లేకపోతే వేరు కుళ్ళు, ఎండు తెగులు అశించి అవకాశం ఉంటుందని ఏవో పవన్ కుమార్ తెలిపారు.

## సాయిబాబా మరణానికి ప్రభుత్వమే బాద్యత వహించాలి

**కోవెలకుంట్ల , అక్టోబరు 13,ప్రభాతవార్త**




సాయిబాబా మరణానికి ప్రభుత్వమే బాద్యత వహించాలని ప్రజస్వా మ్యహక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా అద్యక్షలు జికరుణాకరురావు, కార్యదర్శి లాయర్ జియల్ నరసింహులు అనా న్నరు. అదివారము వారు కోవెలకుంట్లలోవిలేకర్లతో మాట్లాడుతూ ప్రొఫెసరు సాయాబాబా కరణం వలన ఏర్పడిన లోటు ఎవరు పూడ్చలేనిది ఎపి రాష్ట్రంల అనకాపల్లిలో జన్మించిన జియన్ సాయాబాబా యూనివర్శిటిఅప్ హైదరాబాదునందు విద్యా బ్యాసము ముగించుకుని తర్వాత డిల్లీ యూనివర్శిటీలో ఇంగ్లీసు ప్రొషెసరుగాజాయ్ని అయ్యారు. అయన డిల్లీయూనివర్శిటీలో ఉండగా ఒక వ్యక్తి ఇచ్చ స్టేట్‌మెంటు అదారముగా సాయాబాబాను అబూన్‌మడ్ ఉన్న మావోయిస్టులతో సంబందాలున్నాయన్న పేరుతో మే 9వ తేది 2014లో గడి చ్రోలి పోలీసులుసాయాబాబాను అరెస్టు చేసి నాగపూర్‌జైల్లో ఉంచారన్నారు.కేసు విచారించిన సెషన్ జడ్జి సాయాబాబాకు మరోఐదుగురికి మార్చి 3 వతేది 2017యావజీవకారాగార శిక్ష విదించారని చెప్పారు.మార్చి 5వ తేది 2024సంవత్సము హైకోర్టు సాయాబాబాపైన కేసు త్రోసిపుచ్చేంత వరకు అయనను నాగపూర్ జైల్లో90శాతము వికలాందుగుడైనప్పటికి ఒంటరి జీవితాన్ని గడిపాడన్నారు. సాయాబాబా పాగపూర్ సెంట్రల జైల్లో ఉన్నప్పడు సరియైననటువంటి వైద్యసదుపాయాలు కల్పించక పోవడము వల్ల అయన అరోగ్యము దెబ్బతిని కోలుకోలేని స్థితికి వెళ్లి 57సంవత్సరాల వయస్సులోనే మరణించాడానాకి ప్రభుత్వ నిరంబంద విదానాలే కారణమని బావిస్తునా న్నమనా న్నరు.రాజ్యాంగపీఠికలో పేర్కొకన్న ప్రజాస్వామిక సమాజాన్ని నిర్మించుకోవడానాకి అందరికి న్యాయం అందించడానాకి తన అలోచనలను ప్రజలతో పంచుకోవడం ప్రజా ఉద్యమాలకు సహకరించిన ఉన్నత విద్యావంతుడు మేదావి స్నేహశీలి అందరిమన్నలు పొందిన ప్రజాస్వామిక వాది ప్రొసెసరు సాయాబాబ మరనం ఇప్పట్లో ఎవరూ పూడ్చలేనటువంటిదన్నారు. వారి మరణానికి ప్రజాస్వామ్యహక్కుల పరిరక్షణ సంస్థ ప్రగాడ సంతాపాన్ని ప్రకటిస్తుందని చెప్పారు.

## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం

–2000 పదవతరగతి స్నేహితుల ఆర్థిక సహాయం



**గోనెగండ్ల అక్టోబరు 13 ప్రభాతవార్త :** చిన్ననాటి మిత్రుడు మృతి చెందాడని ఆయన కుటుంబం ఇబ్బందుల్లో ఉన్నదని తెలుసుకొని తోటి మిత్రులు 2000 పదవ తరగతి చదివిన స్నేహితులు వారు ఆదివారం ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు.గోనెగండ్ల మండలం పెద్దమరివీడు గ్రామానికి చెందిన నబిరసూల్ (40) బుక్ కీపర్‌గా పనిచేస్తున్నాడు.అయితే గత కొన్ని రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు.మృతి చెందిన నబిరసూల్ కుతూరు వివాహం జరుతుంది ఆర్థిక ఇబ్బందుల్లో ఆకుటుంబం ఉన్నదని తెలుసుకొని 2000సంవత్సరంలో పదవ తరగతి చదివిన స్నేహితులు నబిరసూల్ కుటుంబానికి రూ.50వేలు విరాళం అందజేసి బాసటగా నిలిచారు.అలాగే మిగత పిల్లల చదువులకు కూడా అండగా ఉంటామని వారు ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మిత్రబృందం సభ్యులు షేక్షావలి,గానిగ భాషా,జిక్రియ,ఖాసీంసాహెబ్, కృష్ణ,రంగస్వామి, వీరేష్,రంగన్న, జనార్థన్,రామకృష్ణ,రసూల్ పాల్గొన్నారు.

## డ్రైనేజీ కాలువల ఏర్పాటుకు కొలతలు



**పత్తికొండ, అక్టోబరు 13,ప్రభాతవార్త :** పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి ఆదోని రోడ్డు చర్చి వరకు ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు ఆద్వర్యంలో డ్రైనేజీ కాలువల ఏర్పాటు కొరకు కాంట్రాక్టర్ మడ్డికేరి పాలభాషా,గోవింద్‌రెడ్డిలు ఆదివారం కొలతలు చేపట్టారు. 15వ ఆర్థిక సంఘం గ్రామ పంచాయతీ నిధులతో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## వచ్చే మూడు రోజులు రైతులు అప్రమత్తంగా ఉండాలి

:– భారీ వర్షాల కారణంగా పంటలను కాపాడుకునేందుకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి
:– మండల వ్యవసాయాధికారి వరప్రసాద్



**పెద్దకడుబూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త :** వచ్చే మూడు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున మండలంలో ఆయా గ్రామాల్లోని రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయిధికారి వరప్రసాద్ కోరారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వాతావరణ శాఖ సమాచారం మేరకు ఈ నెల 16వ తేదీ వరకు వర్షాలు ఉన్నందున రైతులు తమ పంటలు కాపాడుకునేందుకు వ్యవసాయ సిబ్బంది తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వరి పంట వేసిన రైతులు వర్షం ఎక్కువైతే పొలాల్లో నీరు నిల్వ ఉండకుండ బయటకు పంపాలని వీలైనంత వరకు పైపాటి ఎరువులు వేసుకోకూడదన్నారు. వేరుశనగకు సంబంధించి పంటకోతలు పూర్తయి ఉంటే వేరుశనగ కాయలు తడవకుండ తార్పాలిన్‌తో కప్పి ఉంచుకోవాలని,పత్తికి తీతలు చివరి దశలో ఉన్నాయి కాబట్టి చివరి తీతను వాయిదా వేసుకోవాలని పత్తి వర్షంలో తడవకుండ కాపాడుకోవాలని ఆయన రైతులకు తెలిపారు. ఈ పంటలతో పాటు పప్పుశనగ,కంది తదితర పంటలపై కూడా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు ఏవైన అనుమానాలు ఉంటే వ్యవసాయాధికారులు,సిబ్బందిని సంప్రదించాలని ఆయన కోరారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రుల ముగింపు ఉత్సవాలు



**నందికొట్కూరు, అక్టోబర్ 13,ప్రభాతవార్త:** శ్రీచక్ర సహిత వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు దేవి శరన్నవరాత్రుల మహోత్సవాల ముగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఆదివారం ఉదయం శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవ విగ్రహాన్ని అత్యంత వైభవంగా అలంకరించిన పల్లకిలో అమ్మవారు ఆశీనులు కాగా దేవాలయం నుండి పురవీధుల గుండా కోట వీధి నందు గల శ్రీసూర్యనారాయణస్వామి ప్రాంగణంలో గల నగరేశ్వరస్వామిని దర్శించుకొని అనంతరం అమ్మవారి దేవాలయంలో వసంతోత్సవం ఉత్సవాలు ముగించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుండి పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలు

**మద్దికెర, అక్టోబరు 13,ప్రభాతవార్త**



మద్దికెర మండలంలో ఈ నెల 14వ తేదీ(నేటి) నుండి 19వ తేదీ వరకు పల్లెపండుగ-పంచాయతీ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ కొండయ్య ఆదివారం తెలిపారు. 14న బసినేపల్లి,15న బొమ్మనపల్లి,16న ఎడవల్లి,17న బురుజుల,18న హంప,19న పెరవలి,అగ్రహారం,మద్దికెర కేంద్రంలో ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు రాకతో ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## నమాజ్ ఆచరణపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

**ఆదోని అర్బన్, అక్టోబరు 13,ప్రభాతవార్త**



ముస్లింలకు అత్యంత పవిత్రమైన నమాజ్ ఆచరణపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఇమామ్ కాసీం మసీదు ప్రధాన ముతవల్లి నథాడ్ ఇస్మాయిల్ తెలిపారు. నమాజ్‌పై శిక్షన తీసుకున్న విద్యార్థులకు ఆదివారం ఇమామ్ కాసీం మసీదులో సర్టిఫికేట్లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవుల సందర్భంగా సున్ని దావతే ఇస్లామి ఆద్వర్యంలో నమాజ్ చేసే పద్ధతి,తల్లిదండ్రులకు ఎలా సేవ చేయాలి,పెద్దలను ఎలా గౌరవించాలి,సోదర భావం ఎలా కలిగి ఉండాలి అనే విషయంపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షలో పాసైన 30మంది విద్యార్థులకు ప్రత్యేకంగా సర్టిఫికేట్లు జారీ చేసినట్లు తెలిపారు. అలాగే విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చిన వారిని సన్మానించినట్లు తెలిపారు.

## మద్దికెరలో కార్డుదారులకు అందని కందిబ్యాళు..!

:– ప్రభుత్వ ఆదేశాలు బేఖాతరు చేస్తున్న రేషన్ డీలర్లు..



**మద్దికెర, అక్టోబరు 13,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డుదారులకు అందించే కందిబ్యాళ్లు కార్డుదారులకు అందడం లేదని పలువురు కార్డుదారులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొన్ని నెలలు కాకముందే నిరుపేదల గురించి ఆలోచించి ప్రతి తెల్ల రేషన్‌కార్డు కలిగిన కుటుంబాలకు దసరా పండుగను పురస్కరించుకుని ప్రతి రేషన్ షాపు నందు కంది బ్యాళ్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇవ్వాలని ఆదేశించినప్పటికీ కొంతమంది రేషన్‌డీలర్లు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారు. మద్దికెర మండలంలో రేషన్ షాపులకు కందిబ్యాళ్లు దిగుమతి చేసుకున్నప్పటికీ కొన్ని రేషన్ షాపుల్లో తూతూమంత్రంగా కొన్ని మాత్రమే పంపిణీ చేసినట్లు తెలుస్తుంది. స్టాకు తక్కువగా ఉంది వచ్చే నెల అందరికి వేస్తామని సమాధానం చెబుతున్నారని కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. దసరా పండుగకు వచ్చిన కందిబ్యాళ్లు ఇప్పుడు ఇవ్వాలని పలువురు ప్రజలు కోరినా ఇవ్వలేదని వాపోయారు. కరోనా సమయంలో ప్రభుత్వం కందిబ్యాళ్లు ఇచ్చినప్పటికీ రేషన్ డీలర్లు పంపిణీ చేయలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రతి నెల వచ్చిన స్టాకును పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరారు.

## పల్లెపండుగ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**తుగ్గలి, అక్టోబరు 13,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ఆద్వర్యంలో నేటి నుండి 21వ తేదీ వరకు అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహించనున్న పల్లెపండుగ కార్యక్రమంలో టిడిపి పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో 23 గ్రామ పంచాయతీలలో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు ఉదయం 10గంటలకు జి ఎర్రగుడి,అమీనాబాద్,పగడిరాయి గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ రాష్ట్ర,జిల్లా నాయకులుతో పాటు మండల పార్టీ నాయకులు,క్లస్టర్,యూనిట్,బూతు ఇంచార్ జ్జులు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,టిడిపి పార్టీ సానుభూతిపరులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేటి నుండి పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు

**పెద్దకడుబూరు, అక్టోబరు 13,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేటి నుండి 20వ తేదీ వరకు ఆయా పంచాయతీల్లో పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, ఉపాధి హామీ సిబ్బంది హాజరు కావాలని ఎంపిడిఓ వెంకటరాముడు ఆదివారం విలేకర్లకు తెలిపారు. ఇటీవల ఆయా పంచాయతీల్లో ఎంపిక చేసిన పనులకు ప్రజాప్రతినిధుల చేత భూమి పూజ చేసి పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ పంచాయతీ వారోత్సవాల్లో ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఆయా గ్రామాలకు కేటాయించిన తేదీల్లో పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ విషయాన్ని ఆయా గ్రామాల సర్పంచ్‌లు,ఎంపిటిసిలు గుర్తించుకోవాలన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సాహించే ప్రతి ఒక్కరిన్ని గౌరవిస్తాం



**ఆత్మకూరు, అక్టోబర్13,ప్రభాతవార్త:** విద్యతో పాటు క్రీడాకారులతో దాగి ఉన్న నైపుణ్యంను వెలికి తీసి గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడలో ఉత్సహంను నింపి క్రీడాకారులకు ప్రోత్సహం అందించే ప్రతి ఒక్కరిని గౌరవ ప్రదంగా గౌరవిస్తామని స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా, మెంబరు ఆసిఫ్ బేగ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటుచేసిన క్రీడల సమావేశానికి ముఖ్య అతిధులుగా హజరైన మైనార్టీ నాయకులు సామాజిక కార్యకర్త మోటర్ షఫివుల్లాను పూలదండలు దుశ్శాలువలతో స్పోర్ట్స్‌క్లబ్ బృందం ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా మోటర్ షపివుల్లా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలలో ఎంతో మంది విద్యతో పాటు క్రీడకారులో ముందుకు వెళ్లాలనే క్రీడాకారులకు అన్ని విదాలుగా చేయూతను అందిస్తున్న స్పోర్ట్స్‌క్లబ్ సేవలు మరవలేనివి అన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఆత్మకూరు పట్టణంలో స్పోర్ట్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో క్రీడలు నిర్వహించి ఎంతో మంది క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. నేడు ఆత్మకూరు పట్టణంలో క్రీడాకారులను ఉత్సహంగా వివిద రకాల క్రీడలను ఆడిస్తూ జాతీయ స్తాయిలో గుర్తింపు తీసుకోని రావడంతో స్పోర్ట్స్‌క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నాకు, వాలీబాల్ కోచ్ స్పోర్ట్స్‌క్లబ్ మెంబరు జూనైద్ బాషలు మరింతగా క్రీడాకారులకు అన్ని విదాలుగా అండగా నిలచి వారి భవిష్యత్‌కు బాటలు వేస్తున్న స్పోర్ట్స్‌క్లబ్ బృందానికి పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# దొంగలు దొరికారోచ్.. పోలీసులకు అప్పజెప్పిన తలముడిపి గ్రామ రైతులు



**మిడుతూరు, అక్టోబర్13, ప్రభాతవార్త;**
రైతుల కంటికి నిద్ర లేకుండా క్షణం క్షణం ఆందోళనతో ప్రతిరోజూ తమ పొలాల్లో రాత్రి ఏం జరుగుతుందో రేపు ఉదయం ఏమి చూడాల్సి వస్తుందో... ఏరోజుకారోజు ఉత్కంఠతతో నిద్రలేని రాత్రులు గడిపారు. నిరంతరం పొలాల్లో విద్యుత్ మోటార్లకు చెందిన వైర్లు చోరీ గురవుతున్న వారిని గుర్తించలేని పరిస్థితి. ఏదైతేనేం చివరికి రైతుల చేతికి దొరికిన దొంగలను స్థానిక పోలీసులకు అప్పగించారు. మండలంలోని ఏకేఆర్ క్యాంపులో వైరు దొంగలించి, ఈ ప్రాంతానికి కొద్ది దూరంలో వైరును కాల్చుతుండగా, అదే సమయంలో అటువైపు వెళ్తున్న తలముడిపి గ్రామానికి చెందిన రైతులు అనుమానాస్పదంగా వారి వద్దకు వెళ్లి పరిశీలించగా వారి వద్ద వైర్లు కట్టలను గుర్తించారు. అనుమానంతో వారిని విచారించగా తీగల డొంకంతా కదిలింది. వీరంతా బండిఆత్మకూరు మండలం రేగడగూడూరు గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు. వెంటనే వారిని తలముడిపి గ్రామస్తులు స్థానిక పోలీసులకు అప్పగించారు. ఇది ఇలా ఉండగా గత కొన్ని సంవత్సరాలుగా తరచుగా పొలాల్లో వ్యవసాయ మోటార్లకు చెందిన వైర్లు చోరీకి గురవుతున్నాయి. ఇది కాలక్రమేనా ఒకేరోజు పదుల సంఖ్యలో మోటార్లకు చెందిన వైర్లు చోరీ గురైన సందర్భాలు ఉన్నాయి. దీంతో రైతు తీవ్రంగా నష్టపోయేవారు. కొన్ని సందర్భాల్లో మోటార్లు కూడా చోరీకి కూడా చోరీకి గురయ్యాయి. వైర్లు చోరీకి గురైనప్పుడల్లా రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు, మోటార్లు దొంగతనం అయితే రూ.50 వేల పై వరకు, మిగతా ఖర్చులతో రైతుకు తీవ్ర ఇబ్బందులు కలిగి ఆర్థికంగా నష్టపోతున్నారు. అంతేగాకుండా జిందాల్ ప్యాక్టరీకి చెందిన బ్యాటరీలు, ఎక్కడైనా రాత్రి సమయంలో ఇతర వాహనాలు నిలబడిన సంబంధిత బ్యాటరీలు కూడా చోరీకి గురవుతున్నట్లు తెలిసింది. అదేవిధంగా ఇటీవల మిడుతూరు మండలంలో చింతలపల్లి సాయిబాబా దేవాలయంలో, హుండీ పగలగొట్టి అందులో నగదు చోరీకి గురైంది. అదేరోజు చెరుకుచర్ల బాట వద్ద ఆంజనేయస్వామి విగ్రహం వద్ద విగ్రహం వద్ద వైరు, అలగనూరు రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి విగ్రహం వద్ద హుండీ పగలగొట్టి, గంట కూడా చోరీకి గురయ్యింది. అదేరోజు చెరుకుచర్ల బాట వద్ద ఆంజనేయస్వామి విగ్రహం వద్ద విగ్రహం వద్ద వైరు, అలగనూరు రిజర్వాయర్ వద్ద ఏర్పాటు చేసిన ఆంజనేయస్వామి విగ్రహం వద్ద హుండీ పగలగొట్టి, గంట కూడా చోరీకి గురయ్యింది. ప్రస్తుతం దొంగతనాలతోపాటు ఇటీవల జరిగిన చోరీలన్నీ పట్ట పగలు జరిగినవే. పోలీసులు వీటన్నిటిపై ప్రత్యేక దృష్టి పెట్టి విచారించి వైర్లను కొనుగోలు చేసే వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకుని, భవిష్యత్‌లో పొలాల్లో, ఇతర ప్రాంతాల్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని రైతులు, ప్రజలు కోరుతున్నారు.

# ఆస్ట్రేలియా విక్టోరియన్ పార్లమెంటు సమావేశాలకు ఆహ్వానం

**నంద్యాల, అక్టోబరు 13,ప్రభాతవార్తప్రతినిధి**
ఆస్ట్రేలియావిక్టోనియన్ లెజిస్లేటివ్ సెషన్ హాజరైన బారత పార్లమెంటు సభ్యులు బారతీయ సంతతికి చెందిన ఆరోగ్య సంరక్షణ నిపుణులను సత్కరించి గౌరవించాలని అస్టేలియన్ ప్రభుత్వం నిర్ణయించి నంద్యాల పార్లమెంటు సభ్యురాలు లోక్ సభ టిడిపి డిప్యుటి ఫ్లోర్ లీడరు డాక్టరు బైరెడ్డి శబరికి అహ్వానము పంపారు. అస్టేలియనే దేశం మేల్ఫోర్న్ విక్టోరియా ప్రభుత్వంశాసన మండలి ఓఎయం యంపిలీ తర్లామిస్ బారతదేశంలోని నంద్యాల పార్లమెంటు కు ప్రాతినిద్యం వహిస్తున్న యంపి డాక్టరు బైరెడ్డి శబరికి ఆహ్వానము పంపారు. డాక్టరు బైరెడ్డి శబరి వారి ఆహ్వానాన్ని అంగీకరించారు. అక్టోబరు 17నుండి 19వరకు జరిగే విక్టోరియన్ పార్లమెంటు సమావేషానికి మాజరు అవుతానని యంపి శబరి అదివారము తెలిపారు. మన దేవానికి ప్రతినిద్యము వహిస్తూ ప్రసంగించగలనిన బారత దేశ సాంస్కృతిక ప్రభుత్వ సంబందాలలను పెపొందించడంతో ఒక ముఖ్యమైన ఘట్టాన్ని ప్రదానం చేసా _నని శబరి వివరించారు. అలాగే విక్టోరియి ప్రభుత్వం మద్దత్తుతో అస్టేలియి నిర్వహించే కార్యక్రమాంలో గౌరవ అతిథిగా హాజరు అవుతానన్నారు. అస్టేలియన్ కమ్యునిటికి విశిష్ట సేవలందిస్తున్న బారతీయ సంతతికి చెందిన వైద్యలు ,నర్సుల అసాదారణమైన సహకారాన్ని జరుపు కోవడ ం గర్తించడము ఈవెంట్ లక్ష్యం ఈ గుర్తింపు అస్టేలియాలో అరోగ్య సంరక్షణ సేవలను బలోపేతము చేయడములో బారతీయ వారసత్వనికి చెందిన అరోగ్య సంరక్షణ నిపుణులు



పోషిస్తున్న కీలక పాత్రను హైలెట్ చేస్తుందని రెండు దేవాల మద్య శాశ్వతమైన సంబందాన్ని బలోపేతము చెబుతుందన్నారు. నాకు ఈ అవకాశము కల్పించిన బాతర ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ మా ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు రాష్ట్ర మంత్రి నారాలో కేష్ వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు.

# శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో పోటెత్తిన భక్తులు



**మంత్రాలయం,అక్టోబర్ 13,ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు.విజయదశమి పర్వదినం సందర్భంగా వరుసగా సెలవు రోజులు రావడంతో దేశంలోని వివిధ ప్రాంతాలనుండి భక్తులు ఎక్కువగా తరలివచ్చారు.ఏపినుండే కాక కర్ణాటక,తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.శ్రీమఠం పరిసరాలు,మధ్వ కారిడార్,అన్నపూర్ణ భోజనశాల,పరిమళ ప్రసాద కౌంటర్‌లు,భక్తుల క్యూలైన్‌లు, తుంగభద్ర నదీతీర ప్రాంతాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. తుంగభద్ర నదిలో పుణ్య స్నానాలు అచరించి స్వామివారిని దర్శించుకున్నారు.తరలివచ్చిన భక్తులను పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

# ప్రశాంతంగా ముగిసిన బన్నీ ఉత్సవం

**– సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఆలూరు సీఐ శ్రీనివాసుల నాయక్**



**ఆలూరు రూరల్, అక్టోబర్13, ప్రభాతవార్త:**
కర్నూలు జిల్లా హోళగుంద మండలం దేవరగట్టు బన్నీ ఉత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆధ్వర్యంలో బన్నీ ఉత్స వాన్ని అలాగే కళ్యాణం, భవిష్యవాణి ప్రశాంతంగా ముగిశాయని ప్రతి ఏటా మాదిరిగానే వర్షాలు బాగా పడాలని, పంటలు బాగా పండి మంచి జరగాలని భవిష్యవాణిలో తెలిపారు. అలాగే 2లక్షలకు పైగా బన్నీ ఉత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, డీఎస్పీ వెంకట్రామయ్య ఆధ్వర్యంలో తాగునీరు మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే బన్నీ ఉత్సవం సందర్భంగా 60 మందికి గాయాలు కావడం జరిగిందన్నారు. మొత్తం 60 మందిలో 30 మందికి చిన ్న చిన్న గాయాలయ్యాయని సీఐ తెలిపారు. కర్నూలు జిల్లాలోని వివిధ స్టేషన్ల నుండి బందోబస్తు నిర్వహించేందుకు వచ్చిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారని తెలిపారు. అలాగే సహకరించిన మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# రావణకాష్ట వేడుకలలో పాల్గొన్న ఎం.పి.శబరి



**నందికొట్కూరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త:**
దసరా ఉత్సవాలలో భాగంగా జమ్మిచెట్టు వద్ద ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బైరెడ్డి శబరి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.శనివారం దశమి సంధర్భంగా ఏర్పాటు చేసిన ఆధ్యాత్మిక ప్రసంగాలు, పెద్దలను గౌరవించే విధానం ప్రజలను ఆకట్టుకున్నాయి. అనంతరం చెడుపై మంచి విజయం గుర్తుగా రావణ బొమ్మదహన కార్యక్రమాన్ని ఎం.పి. శబరి చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, బి.శ్రీధర్, అలువాల బాలయ్య, భానుప్రకాష్‌రెడ్డి, బిజెపి నాయకులు చల్లాదామోదర్‌రెడ్డి, వ్యాఖ్యాతగా రామనాయుడు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ భంధోబస్తు ఏర్పాటు చేశారు.

# దుర్గామాతకు పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని

**బనగానపల్లె, అక్టోబర్13, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు విజయదశమి పండుగను పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ, కుమారుడు కాటసాని ఓబుళరెడ్డి,కోడలు కాటసాని మేధాశ్రీ రెడ్డి, మనువరాలు కాటసాని కాత్యాయినిరెడ్డి దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం విజయదశమిని పురస్కరించుకుని అమ్మవారి ఉత్సవమూర్తిని ఊరేగింపు సందర్భంగా ఆయన స్వగృహం వద్ద దుర్గామాతకు టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలు సుఖసంతోషాలతో, రైతులు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



# పగిడ్యాల మండలంలో వైభవంగా విజయదశమి

**పగిడ్యాల, అక్టోబరు 13,ప్రభాతవార్త**
పగిడ్యాల మండలంలో శనివారం వైభవంగా విజయదశమి పండుగను ప్రజలు జరుపుకున్నారు. పంచభక్షపరమాన్నాలను ఆరగించి ఆనందంతో రైతులు ప్రజలు పండుగను జరుపుకున్నారు. మండలంలోని పికె.ప్రాగటూరు, నె హ్రూనగర్, కొత్త ముచ్చుమర్రి, పాత ముచ్చుమర్రి, వనములపాడు, ఆంజనేయనగర్, బీరవోలు, సంకిరేణిపల్లె, పగిడ్యాల, లక్ష్మాపురం, పడమర ప్రాతకోట, తూర్పు ప్రాతకోట, రైతుపల్లె, ఎం.గణపురం, ఎన్.గణపురంగ్రామాలలోని గ్రామదే వతలైన సుంకులమ్మ, ఎల్లమ్మ మొదలగు దేవతల ఆలయాలకు వెళ్లి ప్రజలు దూపదీనైవేద్యాలు అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం నూతన వస్త్రాలు ధరించి సాంప్రదాయ బద్ధంగా గ్రామశివారుల్లోఉన్న జమ్మిచెట్టు వద్దకు ప్రజలు భాజాభజంత్రీలతో గ్రామ ఉత్సవ విగ్రహాలతో వెళ్లి ప్రతే ్యక పూజలు నిర్వహించి జమ్మిచెట్టు చుట్టూ ప్రదక్షణలు చేశారు. జమ్మి పత్రెను బకరినొరకు సమర్పించుకునిపెద్దల ఆశీర్వాదాలు పొందారు. నంద్యాల ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి ఆమె స్వగ్రామమైన ముచ్చుమర్రిలోని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ విగ్రహాల ఊరేగింపు కార్యక్రమంలో స్వామివారల పల్లెకి మోసారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, లలితమ్మ, గ్రామపెద్దలు గ్రామప్రజలు పాల్గొన్నారు. దసరాపండుగను పగిడ్యాల మండలంలో ఘనంగా జరుపుకొన్నారు. ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సి.శరత్‌కుమార్‌రెడ్డి, ఎఎస్ఐ కృష్ణుడు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఆత్మకూరు పట్టణంలో అంగరంగ వైభవంగా దుర్గదేవి వేడుకలు

**: ఊరేగింపుగా తరలి వెళ్లిన భక్తాదులు**
**: పట్టణంలో విజయదశమి సంబరాలతో దుర్గామాత భక్తాదులు**



**ఆత్మకూరు,అక్టోబర్13, ప్రభాతవార్త:**
పండుగలను సంప్రదాయంగా జరుపుకోని వాటి మనుగడ మరవకుండా పండుగల యొక్క ప్రాధాన్యత కొనసాగించే విదంగా ముందుకు వెళ్తూ అన్ని కులమాతాలకు అతితంగా విజయదశమి వేడుకల పండుగ పర్వదినాన్ని నిర్వహించుకోని శనివారం పట్టణంలో అంగరంగ వైభవంగా దుర్గామాత దేవి, కాళికదేవి, అంభాభవాని రూపంలో వెలసిన దేవతల విగ్రహాలను ఊరేగింపుగా భక్తాదులు తరలి వెళ్లారు. ముందుగా రాజావీదిలో వెలసిన అంభాభవాని, అమ్మవారిశాలలో వెలసిన దుర్గాదేవి, వడ్లపేటలో కాళికమాత, కిషన్‌సింగ్ వీది దుర్గాదేవి మాతను ఉరేగింపు గాందీపార్కు, తోటగేరి, కప్పలకుంట, పాతబస్టాండ్, బస్టాండ్ మీదుగా ఉరేగింపుగా తీసుకెళ్లారు. భక్తుల యెక్క నమ్మకంతో అమ్మవారు దర్శన బాగ్యం కలిగించి విజయదశమి పండుగ పర్వదినం సందర్భంగా నవరాత్రుల ఉత్సవాలు 9రోజులు పురష్కరించుకోని చివరిరోజు భక్తులకు పూజలు అందుకొని వివిద రూపాలలో భక్తాదులకు, ప్రజలకు అమ్మవారు ఉరేగింపుగా తరలి వెళ్లారు.

# విజయదశమిని పురస్కరించుకుని శ్రీ చౌడేశ్వరిదేవికి ఘనంగా పూజలు



**బనగానపల్లె, అక్టోబర్13, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి దేవస్థానం నందు దేవి శరన్నవరాత్రుల్లో చివరి రోజు శనివారం దసరాను పురస్కరించుకుని అమ్మవారికి అభిషేకం, నిత్యార్చన, విశేష పూజ, క్రతువులు నిర్వహించి యాగశాల ఆవాహిత, దేవత పూజలు నిర్వహించిన కలశ ఉద్వాసన నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అమ్మవారి ఉత్సవమూర్తి నిజరూప చౌడేశ్వరి అమ్మవారి అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. సాయంత్రం శమి పూజ, సింహవాహనం, సేవ గ్రామోత్సవంతో ఉత్సవాలు పరిసమాప్తమయ్యాయి. అలాగే ఆదివారం నందవరం నందు ఊరి జాతర సందర్భంగా గ్రామ క్షేమాన్ని కోరి మంచి వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామ ప్రజలందరూ కూడా ప్రతి ఇంటి నుంచి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఇందులో భాగంగా భక్తులకు తీర్థప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ, ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డి, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, భక్తులు అధిక సంఖ ్యలో పాల్గొనడం జరిగింది.

# క్రైస్తవ సమాజానికి అండగా ఉంటా

**– ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి**



**ఆదోని,అక్టోబరు 13,ప్రభాతవార్త :** క్రైస్తవ సమాజానికి ఎల్లప్పుడు నేను తోడుగా ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్‌కెడి కాలనీలో ఉన్నటువంటి చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రార్థనలు చేస్తున్నటువంటి వారందరిని ఉద్దేశించి మాట్లాడారు. నేను ఆదోనిలో రోజుకు 15గంటలు పనిచేస్తున్నానని వాటన్నింటి నుండి అప్పుడప్పుడు ఉపశమనం కలిగించుకోవడం కొరకు ఇలా దైవ కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటానని అందులో భాగంగా నేడు చర్చికి రావడం మీ అందరిని ఇలా కలవడం నాకు చాలా సంతోషాన్నిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. అలాగే వికలాంగులైన ప్రతిఒక్కరికి ప్రత్యేక సదుపాయాలు,ప్రత్యేక అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆదోనిలో ఉన్నటువంటి 150చర్చిల్లో ఉన్న పాస్టర్లు,క్రైస్తవ సమాజానికి నేనొక్కటే తెలియజేస్తున్నాను ప్రతిఒక్కరు కూడా సుఖశాంతులతో జీవించాలన్నారు. మీకు ఏ సమస్యలు ఉన్నా నన్ను నేరుగా వచ్చి కలవచ్చని ఏ సమస్య ఉన్నా ఆ సమస్యను పరిష్కార దిశగా నేను పనిచేసి మీకు తోడుగా ఉంటానని ఎమ్మెల్యే అన్నారు.

# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం



**శ్రీశైలంప్రాజెక్టు,అక్టోబర్13,ప్రభాతవార్త**
లోక కల్యాణం కొసం దేవస్థానం శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా) జరిపించ బడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# స్వామి వార్లను దర్శించుకుంటున్న ఎమ్మెల్యే

**– ఆలూరు ఎమ్మెల్యే బుసేని విరుపాక్షి**



**ఆలూరు,అక్టోబరు 13,ప్రభాతవార్త**
రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు మాళమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలను ప్రతిఒక్కరు ప్రశాంతంగా జరుపుకోవాలని ఆలూరు ఎమ్మెల్యే బుసేని విరుపాక్షి అన్నారు. ఈ సందర్భంగా శనివారం విజయదశమి సందర్భంగా దేవరగట్టులో శ్రీ మాళమల్లేశ్వర స్వామిలను తనయుడు చంద్రశేఖర్‌తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ ప్రతిఒక్కరు విజయదశమి పండుగను తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పురోహితులు తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు శ్రీరాములు,చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య,లింగంపల్లి మౌనేష్,ఎంపిటిసి మంజునాయక్,కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్దలతో ముగిసిన శరనవరాత్రుల ఉత్సవాలు



**కోవెలకుంట్ల ,అక్టోబరు 13,ప్రభాతవార్త**
హిందువుల పండుగలోఎంతో గొప్పగా చేయు దసరా నవరాత్రి ఉత్స వాలు భక్తి శ్రద్దలతో అదివారముతో ముగిశాయి అందులో బాగంగా కోవెలకుంట్ల పట్టణంలో వెలసిన అమ్మవారిని అర్యవైశ్యులు ఎంతో భక్తి శ్రద్దలతో పూజించారు 9 రోజుల పాటు వివిద రూపాల్లో అమ్మ వారు భక్తులకు దర్శనము ఇచ్చారు. అమ్మవారికి అర్యవైశ్యులు ప్రతి రోజు తమ కుటుంబ సమేతముగా పూజలు చేసి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. అందులో బాగంగా అదివారము కోవెలకుంట్ల మేజరు గ్రామ పంచాయితీ వార్డు మెంబరు కాల్వ శ్రీవాణి కాల్వ నాగేశ్వరావు కుటుంబ సమేతముగా అమ్మవారి సేవలు పాల్గొని పూజలు చేశారు అనంతరము అక్కడ భక్తులకు దాన దర్మాలు చేశారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి ముగ్గురు మృతి

**ఆలూరు రూరల్, అక్టోబర్13, ప్రభాతవార్త:**
విజయదశమి పర్వదినాన బళ్లారి జిల్లా హగిరి మండలం తగ్గినబూదేహాల్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు కలిసి ద్విచక్ర వాహనం పై ఆలూరులోని దేవరగట్టు మల్లేశ్వరస్వామి బన్నీ ఉత్సవానికి వెలుతూ శనివారం రాత్రి అరికెర-కరిడిగుడ్డం గ్రామాల మధ్య ద్విచక్ర వాహనం అదుపుతప్పి ముగ్గురు మృతి చెందారు. బంధువులు తెలిపిన వివరాల మేరకు బళ్లారి జిల్లా తగ్గినబూదేహాల్ గ్రామానికి చెందిన ముగ్గురు స్నేహితులు దేవరగట్టు ఉత్సవానికి తిలకించేందుకు రాత్రి ద్విచక్ర వాహనం పై వెలుతూ కరిడిగుడ్డం సమీపంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి హారీష్(22), మల్లికార్జున(26) ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా విషమంగా ఉన్న రవికుమార్‌ను స్థానికులు అంబులెన్స్‌లో ఆలూరు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం వైద్యులు బళ్లారి ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన స్నేహితులైన యువకులు, చేతికందివచ్చిన కుమారులు మృతి చెందడంతో ఆసుప్రతి ప్రాంగణంలో తల్లిదండ్రులు, బంధువుల రోదనలు అందరిని కంటతడి పెట్టించింది. పోలీసుల నిర్లక్ష ్యం ప్రమాదానికి కారణమని ప్రజా సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. వందలాది మంది పోలీస్ సిబ్బందిని ఏర్పాటుచేసిన ప్రమాదాలు జరగడం గమనార్హం. ప్రమాదంలో మృతిచెందిన యువకుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.10వేలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.



# ఐదు కోట్లమంది ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి..

**– అనంతపురం జిల్లా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**ఆలూరు,అక్టోబరు 13, ప్రభాతవార్త**
రాష్ట్రంలోని ఐదు కోట్లమంది ప్రజలు సుఖసంతో షాలతో వర్థిల్లాలని అనంతపురం జిల్లా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. శనివారం ఆలూరు నియోజకవర్గంలోని దేవరగట్టులో వెలసిన శ్రీ మాళమల్లేశ్వర స్వామిని ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులుతో కలిసి ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ఎన్నికల ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిలు కృషి చేస్తున్నార న్నారు. శ్రీ మాళమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాలను ప్రతిఒక్కరు తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరు అన్న దమ్ముల్లా కలిసిమెలసి పండుగను జరుపుకో వాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయరాం, సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి, చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులును తెదేపా నాయకులు,కార్యకర్తలు పూలమాలతో ఘనంగా సన్మానించారు.